ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 20 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 29 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షం..



• 2లో

# టచ్ చేసి చూడు.. మసి కావాల్సిందే

## కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేయి వేస్తే మాడి మసై పోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కేసీఆర్ మాట్లాడుతూ, తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చేసిన కామెంట్‌పై స్పందించారు. ఇక్కడ కాపలా ఉన్నది తానేనని. తమ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు కేసీఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు.పాలమూరుకు కాంగ్రెస్ ప్రభుత్వం వర్సిటీ ఇస్తే.. కేసీఆర్ నిర్మించారా? అని నిలదీశారు. ఏం చేశారని పాలమూరు ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో నిద్రపోవడానికి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలా అన్నారు. కారు రిపేర్‌కు వెళ్లిందని కేటీఆర్ అన్నారని.. 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు తరిమికొట్టారన్నారు. కారు షెడ్డు నుంచి బయటకు రాదని, అది పూర్తిగా పాడైపోయిందన్నాని వ్యాఖ్యానించారు.

# ప్రశాంతంగా తొలి దశ పోలింగ్

**21 రాష్ట్రాలలోని 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 16.63 కోట్ల మంది ఓటర్లు**

**8 మంది కేంద్ర మంత్రుల భవిష్యత్ తేలేది నేడే**

**చత్తీస్ గడ్, మణిపూర్, బెంగాల్ మినహా అన్ని చోట్ల పోలింగ్ జోరు**

**తమిళనాడులో ఓటు వేసిన సినీ రాజకీయ ప్రముఖులు**

**ఓటు హక్కు వినియోగించుకున్న స్టాలిన్, తమిళి సై**

**సద్గురు జగ్గీవాసుదేవ్ , బాబా రామ్ దేవ్ తదతరులు**

**చత్తీస్ గడ్ లో మావోయిస్ట్ ల బాంబుల మోత**

**మణీపూర్ లో కాల్పులు కలకలం**

**బెంగాల్ లో తృణమూల్ , బిజెపి మధ్య ఘర్షణలు**



హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 6 గంటలవరకూ కొనసాగనుంది. దీంతో సాధారణ పౌరులతో పాటు ప్రముఖులు కూడా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివెళ్లి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం పోలింగ్ ప్రారంభం కాగా.. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకోనున్న 16.63 కోట్ల మంది ఓటర్లు

తొలిదశ లోక్ సభ ఎన్నికల్లో 8 మంది మంత్రులు, 2 మాజీ ముఖ్యమంత్రులు,

మిగతా 3లో..

## మా ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టాం

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**ఖమ్మం, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

బీజేపీ ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టామని, రామ రాజ్యం వచ్చిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎంపీ అయ్యాక సికింద్రాబాద్

మిగతా 2లో..

## ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు కేసీఆర్

# బస్సు యాత్ర

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నెల 22 నుంచి మే 10వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ బస్సు యాత్ర పర్మిషన్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌ను బీఆర్ఎస్ నాయకులు కే వాసుదేవా రెడ్డి శుక్రవారం కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. ఈ నేపథ్యంలో యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాత్రకు పోలీసుల సహకారం

మిగతా 2లో..



## సింగరేణి 'విద్యుత్'కు డిమాండ్

**- సంస్థ ముంగిట కొత్తగా విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ప్రతిపాదనలు**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 800/2 యూనిట్లకు ఒత్తిడి**

హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)

బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి జైపూర్ విద్యుత్ ప్లాంట్‌తో విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి కూడా విస్తరించింది. దీంతో సింగరేణి సంస్థ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచాలనే ఆలోచనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చాయి. దేశవ్యాప్తంగా క్రమంగా విద్యుత్ డిమాండ్ పెరగడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్‌టీపీసీ, జెన్‌కో లాంటి

మిగతా 2లో..



## ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు

### జైలుకు పోతారు

### ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

సోషల్ మీడియాలో తప్పుడు వార్తలతో ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని, ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్లు.. కానీ అప్పటికే ఖజానాలో 3960కోట్లు లోటు ఉందని తెలిపారు. రూ. 7 వేల కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి?

మిగతా 2లో..

## షర్మిలకు ఈసీ నోటీసులు



• 2లో

## ఉద్యోగులపై ఈసీ నజర్

- నియమావళి ఉల్లంఘిస్తే కొలువుకు ఉద్వాసనే..
- సోషల్ మీడియాలపై సైతం కన్ను

• 2లో

# మా ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టాం

ఎలా డెవలప్మెంట్ అయ్యిందో చూస్తున్నామని తెలిపాడు.
కిషన్ రెడ్డి అందరిలా కాదు.. ఆయన అవినీతి నాయకుడు కాదన్నారు. తెలంగాణ కోసం అనేక మంది చనిపోయారని పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన వారి ఆత్మలు శాంతించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి లేదన్నారు.

ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగంగా ఎదుగుతున్నామని తెలిపారు. 2047 లోపు దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశాం.. జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు స్వేచ్ఛగా భారత ప్రభుత్వంలో ఉందన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేశాం.. %జూూూ%ను తీసుకువచ్చామని పేర్కొన్నారు. బీజేపీ దేశంలోనే అత్యంత ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం జరుగుతుంటే.. అక్కడ మన విద్యార్థులు ఉన్నారని, రెండు దేశాలతో మాట్లాడి.. యుద్ధాన్ని ఆపి విద్యార్థులను తీసుకోవచ్చారు మోడీ అని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేనంతగా దేశంలో డిజిటల్ ట్రాన్సాక్షన్స్ తీసుకువచ్చామని క్లారిటీ ఇచ్చారు.

గతంలో 33% రిజ్వరేషన్ ఇస్తామని అన్నారు కానీ ఇవ్వలేదు కాంగ్రెస్ అన్నారు. మోడీ వచ్చారు.. చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. దేశం ఇప్పుడు అత్యంత శక్తి వంతమైనదిగా అవతరించిందన్నారు. రక్షణ వ్యవస్థలో అత్యంత శక్తివంతంగా తయారు అయ్యామన్నారు. కిషన్ రెడ్డి నాతో పాటు పని చేశారన్నారు. మీ సమస్యలను.. మీ ఆలోచనలు కిషన్ రెడ్డి పార్లమెంట్ లో వినిపిస్తారని తెలిపారు. కిషన్ రెడ్డిని గెలిపించండి అని కోరారు. మల్కాజ్ గిరి అభ్యర్థిగా ఈటెలను గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పని చేశాడని, బీఆర్ఎస్ అవినీతిని చూసి బయటకు వచ్చేశాడని కీలక వ్యాఖ్యలు చేశారు.
బీజేపీ ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టామని, రామ రాజ్యం వచ్చిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎంపీ అయ్యాక సికింద్రాబాద్ ఎలా డెవలప్మెంట్ అయ్యిందో చూస్తున్నామని తెలిపాడు.
కిషన్ రెడ్డి అందరిలా కాదు.. ఆయన అవినీతి నాయకుడు కాదన్నారు. తెలంగాణ కోసం అనేక మంది చనిపోయారని పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన వారి ఆత్మలు శాంతించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి లేదన్నారు.

ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగంగా ఎదుగుతున్నామని తెలిపారు. 2047 లోపు దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశాం.. జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు స్వేచ్ఛగా భారత ప్రభుత్వంలో ఉందన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేశాం.. %జూూూ%ను తీసుకువచ్చామని పేర్కొన్నారు. బీజేపీ దేశంలోనే అత్యంత ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం జరుగుతుంటే.. అక్కడ మన విద్యార్థులు ఉన్నారని, రెండు దేశాలతో మాట్లాడి.. యుద్ధాన్ని ఆపి విద్యార్థులను తీసుకోవచ్చారు మోడీ అని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేనంతగా దేశంలో డిజిటల్ ట్రాన్సాక్షన్స్ తీసుకువచ్చామని క్లారిటీ ఇచ్చారు.

తంలో 33% రిజ్వరేషన్ ఇస్తామని అన్నారు కానీ ఇవ్వలేదు కాంగ్రెస్ అన్నారు. మోడీ వచ్చారు.. చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. దేశం ఇప్పుడు అత్యంత శక్తి వంతమైనదిగా అవతరించిందన్నారు. రక్షణ వ్యవస్థలో అత్యంత శక్తివంతంగా తయారు అయ్యామన్నారు. కిషన్ రెడ్డి నాతో పాటు పని చేశారన్నారు. మీ సమస్యలను.. మీ ఆలోచనలు కిషన్ రెడ్డి పార్లమెంట్ లో వినిపిస్తారని తెలిపారు. కిషన్ రెడ్డిని గెలిపించండి అని కోరారు. మల్కాజ్ గిరి అభ్యర్థిగా ఈటెలను గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పని చేశాడని, బీఆర్ఎస్ అవినీతిని చూసి బయటకు వచ్చేశాడని కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు కేసీఆర్ బస్సు యాత్ర

అందించేలా చూడాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి కోరారు.ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 3-4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్ షోలుంటాయని, పార్టీకి అనుకూలంగా ఉండే రూట్‌మ్యాప్‌ను, ప్రదేశాలను నాయకులే కూర్చొని నిర్ణయించాలని నిన్న జరిగిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేసీఆర్ సూచించారు. రోడ్‌షోలు ఉదయం 8 నుంచి 10 గంటల మధ్య ఉంటాయని, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటాయని తెలిపారు. బస్సుయాత్రలు చేస్తూనే మధ్యలో బహిరంగ సభల్లో కూడా పాల్గొంటానని చెప్పారు. సిద్దిపేట, వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాల్లో కూడా కొన్ని బహిరంగ సభలు ఉంటాయన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలని కోరారు.

# షర్మిలకు ఈసీ నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. వైసీపీ నేతలు మల్లాది విష్ణు, అవినాష్ రెడ్డితో పాటు వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజాగా ఆమెకు నోటీసులు పంపారు. కడప లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వైఎస్ షర్మిల.. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ అవినాష్ తదితరుల పాత్ర ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వివేకా కేసు పదే పదే ప్రస్తావనకు వస్తోంది. వివేకా కేసుపై వ్యాఖ్యానించవద్దని కడప కోర్టు ఇప్పటికే ఆమెను ఆదేశించింది.

# సింగరేణి 'విద్యుత్'కు డిమాండ్

విద్యుత్ సంస్థలను నిర్వహిస్తున్నప్పటికీ విద్యుత్ రంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్న సింగరేణిపై ఒత్తిడి పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 15వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ కొనసాగుతున్నది. అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నది. అయితే మరో ఐదేళ్లలో అంటే 2029 వరకు రాష్ట్రంలో 27వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. దేశవ్యాప్తంగా కూడా గత సంవత్సరం వరకు ఒకరోజు 175మెగావాట్ల నుంచి 200మెగావాట్ల విద్యుత్ అవసరాలు ఉంటే, ఈ సంవత్సరం అత్యధికంగా రోజుకు 247మెగావాట్ల విద్యుత్ అవసరాలు నమోదు అయ్యాయి. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా ఎక్కడికక్కడ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాయి. ఈ ఒత్తిడి సింగరేణిపై పడింది. ఇప్పటికే జైపూర్ ప్లాంట్‌లో సింగరేణి సంస్థ 600/2 యూనిట్లతో 12మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో సూపర్ క్రిటికల్ పవర్ స్టేషన్లు వస్తున్నాయి. అంటే విద్యుత్ ఉత్పత్తి 680మెగావాట్లకు పైబడిన విద్యుత్ ప్లాంట్లను మాత్రమే ప్రతిపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఇప్పటికే జైపూర్‌లో 3వ యూనిట్‌గా మరో 800మెగావాట్ల ఉత్పత్తికి అన్ని అనుమతులు తీసుకుని టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వంతో పీపీఏకు సింగరేణి ప్రతిపాదనలు సమర్పించింది. అలాగే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి నుంచి జైపూర్‌లో 800మెగావాట్ల 4వ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టాలని సింగరేణి సంస్థకు ఈ మధ్యనే సూచన చేసింది. ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం పరిశీలన చేస్తున్నది. ఇదిలా ఉండగా రామగుండంలో జెన్‌కో ద్వారా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రభుత్వం ముందు ప్రతిపాదన ఉన్నది. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో 800మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలనే సంకల్పానికి వచ్చింది. అయితే ఈ విద్యుత్ ప్లాంట్ జెన్‌కో ద్వారా ఏర్పాటు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం ఈ ప్లాంట్‌ను కూడా సింగరేణి ద్వారా ఏర్పాటు చేయాలని యోచనకు వచ్చినట్టు సమాచారం. ప్రభుత్వం నుంచి అనధికారికంగా సింగరేణి ముందుకు ఈ ప్రతిపాదన వెళ్లింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే సింగరేణికి ఈ మేరకు ప్రతిపాదనలు చేయాలని సూచించినట్టు సమాచారం. దీంతో సింగరేణి ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 1600మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయి.

కలిసివచ్చే అంశాలు ఎక్కువ..
ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి సుమారు రూ.9కోట్ల ఖర్చు కానుండగా, 800మెగావాట్ల విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు రూ.7వేల కోట్లు అవసరం ఉంటుంది. విద్యుత్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభమయ్యాక నాలుగు సంవత్సరాల్లో ఆ యూనిట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అంటే రూ.7వేల కోట్ల ఖర్చును నాలుగేళ్లలో సింగరేణి వెచ్చించాల్సి ఉంటుంది. ఇలా రెండు యూనిట్లు 800మెగావాట్లవి నిర్మాణం చేయాల్సి ఉంటే సింగరేణి సంస్థ మరో నాలుగేళ్లలో రూ.15వేల కోట్ల బడ్జెట్‌ను వెచ్చించేందుకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది. ఇప్పటికైతే టెండర్ ప్రక్రియలో ఉన్న జైపూర్ 3 యూనిట్‌కు రూ.7వేల కోసం సింగరేణి వెచ్చించాల్సిన అవసరం ఉంటుంది. అయితే బడ్జెట్ విషయంలో జైపూర్ స్టేషన్‌లో ప్లాంట్ల ఏర్పాటుకు ఎలాంటి సమస్య గానీ, కొరత గానీ లేదని సింగరేణి వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 1200మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి ఈ విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి సిద్ధమైతే బొగ్గుతో పాటు సింగరేణి సంస్థ విద్యుత్ రంగంలో కూడా ప్రధాన పాత్ర పోషించే స్థాయికి ఎదుగుతుంది. విద్యుత్ ఉత్పత్తిలో జెన్‌కో లాంటి ఇతర విద్యుత్ ఉత్పత్తి సంస్థల కంటే సింగరేణికి కొన్ని అదనపు సానుకూతలు ఉన్నాయి. గోదావరినది పక్కనే ఉన్న జైపూర్ ప్లాంట్‌కు నీటి సౌలభ్యత పుష్కలంగా ఉంది. దీనికి తోడు ప్లాంట్‌కు నీరు తరలించే వ్యవస్థ కూడా నిర్మించబడి ఉన్నది. మరో ముడిసరుకు అయిన బొగ్గును సింగరేణియే ఉత్పత్తి చేస్తుంది కనుక ఎలాంటి ఇబ్బంది ఉండదు. పైగా శ్రీరాంపూర్, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గు సరఫరాకు కూడా ఖర్చు తగ్గుతుంది. ఇప్పటికే జైపూర్ ప్లాంట్‌కు రైల్వే మార్గాలు కూడా ఏర్పాటు చేయబడి ఉన్నాయి. రామగుండంలో ప్లాంట్ ఏర్పాటు చేస్తే కూడా సింగరేణి సంస్థకు ఇతరుల కంటే ఎన్నో కలిసివచ్చే భౌగోళిక అంశాలు ఉన్నాయి. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై కూడా భారం పడకుండా జెన్‌కోకు సంబంధించిన 570ఎకరాల భూములు కూడా అందుబాటులోనే ఉన్నాయి. ఇదిలా ఉండగా సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్ కాకుండా ఇప్పటికే సోలార్ రంగంలో అడుగుపెట్టింది. మొదటి ఫేస్ కింద 350మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. ఫేస్-2 కింద మరో 232మెగావాట్ల ఉత్పత్తికి కార్యాచరణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు మానేరుపై కూడా 300మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు కూడా సానుకూలత వ్యక్తం చేసి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. మొత్తంగా సింగరేణి ముందు 800/2మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతిపాదనలు ఉన్నాయి.

# ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు

అని భట్టి ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అని తాము ఎప్పుడూ అనలేదని అంటూ త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధం%ొ

%రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు తాను సిద్ధమన్నారు. మార్చి నుంచి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్.. మే నెలల్లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా..

అందుబాటులో ఉంచాం విద్యుత్ అన్నారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్జ్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ, సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు.

అయిదేళ్లు పరిపాలిస్తాం..
సమస్యలు పరిష్కారం చేసే తమ ప్రభుత్వం ఉండదని అంటున్న కేసీఆర్, త లకిందులు తప్పస్సు చేసినా అయిదేళ్లు సుస్థిరంగా ప్రజాపాలన సాగిస్తామన్నారు భట్టి . %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ పై విపక్షాల ఆరోపణలపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ తన లాంటి వాళ్లు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తమ లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ని పదేళ్ళలోకెసిఆర్ అసలు పట్టించుకోలేదని అంటూ తాము డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చారని ,దానిని ఆర్డినెన్స్ తెచ్చి ఆ భూములు తెలంగాణకు తిరిగి ఇవ్వలన్నారు. .. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు ఇచ్చామని చెప్పడం సరికాదంటూ రాష్ట్ర వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేల 235 కోట్లు అని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు.

# తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షం..

వడగండ్లతో నష్టపోయిన పంటలు
హైదరాబాద్ : హైదరాబాద్: భానుడి భగభగలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగింది. రాష్ట్రంలోని పలుచోట్ల వర్షం కురిసింది. వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నిజామాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండలో వర్షం కురిసింది.కాగా, ఇందల్వాయి, డిచ్‌పల్లి మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. అలాగే కామారెడ్డి జిల్లాలో రామారెడ్డి, మాచారెడ్డి మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు గుట్టకింది తండాలో ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయి. పలు చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో ఇబ్బందులు పడ్డ ప్రజలు వర్షాలతో కొంత ఊరట పొందారు.

# నామినేషన్ దాఖలు చేసిన కిషన్ రెడ్డి, అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

నామినేషన్ దాఖలు ప్రక్రియ నగరంలో జోరందుకుంది. పార్లమెంట్ స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి సమక్షంలో హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఓవైసీ నామినేషన్ దాఖలు చేశారు.
నామినేషన్ దాఖలు చేసిన కిషన్ రెడ్డి
సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా శుక్రవారం సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో వచ్చారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కిషన్ రెడ్డి వెంట బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఉన్నారు.



# ఉద్యోగులపై ఈసీ నజర్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఉద్యోగులపై కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసింది. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో ప్రస్తుతం ఎన్నికల సీజన్ జోరందుకుంది. నేతలు ప్రచారంలో హోరెత్తిస్తుంటే...ఎన్నికల సంఘం త మ విధుల్లో బిజీగా ఉంది. ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసు కుంటున్న ఈసీ...ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగులపై సైతం ప్రత్యేక దృష్టి సారిస్తోంది.
ఎన్నికల్లో ఉద్యోగులది కీలక పాత్ర...
ఎన్నికల్లో ఉద్యోగులది కీలక పాత్ర ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఎన్ని కల కమిషన్ నిఘా పెట్టింది. వారు ఉపయోగించే వాట్సప్ గ్రూపులు, ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాలను ప్రత్యేక బృందాలతో పరిశీలిస్తోంది. గతంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఆరోపణలు ఉన్న వారిపై అనుమానిత ఉద్యోగులపై మరింత ఫోకస్ పెట్టినట్లు సమాచా రం. ఓ నేతకు గానీ, ఓ పార్టీకి గానీ అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా...వాటిని ఫార్వర్డ్ చేసినా ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లుగానే పరిగణిస్తున్నారు. ఆరోపణలు వచ్చిన ఉద్యోగి ఫోన్ కాల్ డేటాను కూడా పరిశీలించే అవకాశం సైతం లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఆధారాలతో ఫిర్యాదు వస్తే చర్యలు...
జిల్లా వ్యాప్తంగా సుమారు 4 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగు లున్నారు. వీళ్లలో దాదాపు 90 శాతం ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. ఉ ద్యోగుల్లో నాల్గవ శ్రేణి తప్ప అందరికీ ఎన్నికల విదులు తప్పనిసరిగా ఉం టుంటాయి. కలెక్టర్ ఆధ్వర్యంలో వాళ్లంతా పనిచేస్తుంటారు. ప్రస్తుతం పా ర్లమెంట్ ఎన్నికల క్రమంలో వీరికి ప్రత్యేక నియమావళిని ఎన్నికల కమి షనర్ జారీ చేసింది. రాజకీయ నేతలతో ఎలాంటి సంబంధాలు ఉండ కూడదని అందులో స్పష్టం చేసింది. ప్రతి రాజకీయ నేత సమావేశం వీడి యో చిత్రీకరణ ఉంటుందని...ఇందులో ఉద్యోగులు ఉన్నట్లు తెలిసినా.. నే తలతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలతో ఫిర్యాదు వచ్చినా తక్షణమే సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేసింది.


హద్దు మీరితే అంతే సంగతులు...
ఎన్నికల కోడ్‌లో ఉద్యోగులకు ప్రత్యేక నిబంధన ఉన్నప్పటికీ కొందరు వాటిని పట్టించుకోవడం లేదు. జగిత్యాల జిల్లాలో ఇటీవల పలువురు ఉ ద్యోగులను అధికారులు సస్పెన్షన్ చేయడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగు లు రాజకీయ పార్టీలకు ప్రచారం చేయరాదనే నిబంధనలు 1949 సెప్టెం బరు 17వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వివిధ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే అన్ని స్థాయి లు, కేటగిరీల ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లో పారదర్శకంగా వ్యవహరించా ల్సి ఉంటుంది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి అధికారి, ఉ ద్యోగి తన వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుంది. హ ద్దు మీరితే సదరు ఉద్యోగికి ఉద్వాసన తప్పని పరిస్థితి ఉంటుందని ఉన్న తాధికారులు సూచిస్తున్నారు.
తప్పించుకోలేకుండా నిఘా..
ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి వీడి యో సర్వే లైన్స్, స్టాటిస్టికల్ సర్వే లైన్స్ బందాల నియామక ప్రక్రియ పూ ర్తవగా సభ్యులు ఇప్పటికే నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన సభలు, సమావేశాలను అధికారులు చిత్రీకరిస్తున్నారు. వీటిని ప్రత్యేక బృందం వీక్షిస్తోంది. ఉద్యోగులు పాల్గొన్నట్లు దృష్టికి వచ్చినా, ఎవరి నుం చైనా ఫిర్యాదు వచ్చినా సంజాయిషీ నోటీసు జారీ చేస్తారు. ఉల్లంఘించి నట్లు తేలితే సస్పెన్షన్ వేటు వేస్తారు.
సామాజిక మాధ్యమాలపై...
సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, మీడియాలో వచ్చే వార్తలను పరిశీ లించేందుకు ప్రత్యేకంగా మీడియా మానిటరింగ్ బృందాన్ని కలెక్టర్ కార్యా లయంలో ఏర్పాటు చేశారు. ఉద్యోగులు వాట్సప్ గ్రూపులు, ఫేస్ బుక్, ఎక్స్ ఖాతాల్లో రాజకీయ పార్టీలకు అనుకూలంగా, వ్యతిరేకంగా పోస్టులు పెడితే మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటారు. సామాజిక మాధ్యమాల ఖాతాలపై ఈసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది.
ఇవీ తప్పే...
ఉద్యోగులు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఒక అభ్యర్థికి సహకరిస్తు న్నారనే చిన్నపాటి ఆధారాలు దొరికినావేటు పడుతుంది. తన కింది స్థా యి సిబ్బందిని పై అధికారి అధికార దర్పంతో ఒక పార్టీకి సహకరించా లని, ఫలానా పార్టీకి ఓటేయాలని చెపితే ఈసీ చర్యలు తీసుకునే అవ కాశం ఉంది. ప్రధానంగా ప్రచార సభల్లో పాల్గొనడం, తమ కులం నేత లని ప్రచారం చేయడాన్ని కూడా తీవ్రంగానే పరిగణిస్తారు. ఉద్యోగులు త మ సొంత ఊళ్లలోనూ కండువా వేసుకొని ప్రచారం చేయడం, రెచ్చ గొట్టే విధంగా మాట్లాడడం చేసిన వేటు వేసే అవకాశాలున్నాయి. ఈ తరు ణంలో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కొలువలకు ఎసరు వస్తుందని గుర్తుంచుకోవాలని పలు వురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు సూచిస్తున్నారు.

ఇటీవల వివాదాస్పద సంఘటనలు కొన్ని..
జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు వ్యవహరించిన వివాదాస్పద సంఘటనలు చర్చకు వస్తున్నాయి. మల్యాల మండలంలో పనిచేస్తున్న జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం సారంగపూర్ మండలం రేచపల్లి మ్యాడారం తండాకు చెందిన ఓ ఫాక్స్ ఉద్యోగి అధికార కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో ఓ ప్రజాప్రతినిధి చేసిన ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం అధికారులు విచారణ జరిపి సస్పెన్షన్ వేటు వేశారు. అదేవిధంగా సారంగపూర్ మండలం రంగపేటకు చెందిన ఓ ఐకేపీ ఉద్యో గి సైతం అధికార కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం వివాదాస్పద మైంది. ఈ సంఘటనపై సైతం అధికారులు నోటీసులు జారీ చేసి విచా రణ అనంతరం సస్పెన్షన్ చేసినట్లు ఉద్యోగ వర్గాలు అంటున్నాయి. అదేవిధంగా జగిత్యాల మున్సిపల్‌కు చెందిన ఓ కాంట్రాక్టు ఉద్యోగి నిజా మాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థితో ఓ సందర్భం గా కలిసిన ఫోటోలు సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొడుతోంది. ఉద్యో గుల వివాదాస్పద అంశాలపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. విచార ణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.



# ప్రశాంతంగా తొలి దశ పోలింగ్







ఒక మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. మొత్తం 1625 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1625 మందిలో 1491 మంది పురుషులుండగా..134 మంది మహిళలున్నారు. ఇక ఓటర్లలో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్లమంది మహిళలు ఉండగా.. 11,371 మంది ట్రాన్స్ జెండర్లున్నట్లు ఈసీ వివరించింది. వీరిలో 35.67 లక్షలమంది ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 14.14 లక్షల మంది 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నారని, 13.89 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని.. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

తమిళనాడులో ఓటు వేసిన సినీ ప్రముఖులు

ఇక తమిళనాడులో కూడా తొలి దశలోనే పోలింగ్ జరుగుతుండగా.సద్గురు జగ్గీవాసుదేవ్ తమిళనాడులో ఓటు వేశారు. ప్రముఖ నటుడు రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మేరీస్ కాలేజ్‌లో. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చెన్నైలోని ఓ పోలింగ్ బూత్ లో తన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.. చెన్నైలో రాధికా-శరత్ కుమార్ కుటుంబం , భాజపా తమిళనాడు అధ్యక్షుడు, కోయంబత్తూర్ అభ్యర్థి కె.అన్నామలై ఉతుపట్టికి చెందిన కరూర్‌లోని పోలింగ్ బూత్‌లో, భాజపా దక్షిణ చెన్నై అభ్యర్థి తమిళిసై సౌందర్‌రాజన్ . కేంద్రమంత్రి, నీలగిరి అభ్యర్థి ఎల్ మురుగన్ చెన్నైలోని కోయెంబేడులోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. యోగా గురువు రామ్‌దేవ్ బాబా, పతంజలి ఎండీ బాలకృష్ణ ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తమిళనాడుకు చెందిన ప్రముఖ నటులు కమల్ హాసన్, ధనుష్, శివకార్తికేయన్, అజిత్ , ధనుష్, విజయ్ సేతుపతి , యోగి బాబు, హీరోయిన్ త్రిష, వరలక్ష్మీ శరత్ కుమార్, రాధికలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

త్రిపుర సీఎం మాణిక్ సాహా, అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ, రాజస్థాన్ డిప్యూటీ సీఎం దియా కుమారి, తమిళనాడు మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం, రాజస్థాన్ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాఠోడ్, మణిపూర్ సీఎం బీరెన్ సింగ్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, తూత్తుకుడి సిట్టింగ్ ఎంపీ కనిమొళి, డిబ్రూగఢ్ అభ్యర్థి సర్వానంద సోనోవాల్ వంటి ప్రముఖులు తొలిగంటల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తొలి విడతలో తేలనున్న ఎనిమిది మంది కేంద్ర మంత్రుల భవిష్యత్

ఇది ఇలా ఉంటే బిజెపి నుంచి నితిన్ గడ్కరీ (నాగ్‌పూర్), కిరణ్ రిజిజు (పశ్చిమ అరుణాచల్ ), అన్నామలై (కోయంబత్తూర్), తమిళిసై సౌందరరాజన్ (చెన్నై దక్షిణం) సర్వానంద సోనోవాల్ (డిబ్రూగఢ్), భూపేంద్రయాదవ్ (అల్వార్), జితిన్ ప్రసాద (పీలీభీత్) బరిలో ఉన్నారు. కాంగ్రెస్‌లో గౌరవ్ గొగొయ్ (జోర్హాట్), నకుల్‌నాథ్ (ఛింద్వాడా), కార్తీ చిదంబరం (శివగంగ)తో పాటు డీఎంకే నాయకురాలు కనిమొళి తదితరుల భవితవ్యాన్ని నేడు ఓటర్లు తేల్చనున్నారు.

చత్తీస్ గడ్ లో ఐఈడి పేలుడు

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. చిహ్కా గ్రామ సమీపంలో ఓ ఐఈడీని పేల్చేశారు. ఈ పేలుడు ధాటికి సీఆర్పీఎఫ్‌కు చెందిన అసిస్టెంట్ కమాండంట్ తీవ్రంగా గాయపడ్డారు. సీఆర్పీఎఫ్ జవాన్ ఎన్నికల డ్యూటీలో ఉండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. గాయపడ్డ జవాన్‌ను బైరామ్‌గర్హ్ ఆస్పత్రికి తరలించినట్లు బీజాపూర్ పోలీసులు






పేర్కొన్నారు. ఐఈడీ పేలుడు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ ఏరియాలో కూంబింగ్ చేపట్టారు.

మణిపూర్ లో కాల్పులు.. బెంగాల్ లో ఘర్షణలు

ఇక మణిపూర్‌లోని తమన్‌పోక్పి పోలింగ్ కేంద్రం వద్ద దుండగులు కాల్పులు జరపడంతో కలకలం రేగింది. ఇక పశ్చిమ బెంగాల్ కూచ్‌బెహర్ జిల్లాలో బీజేపీ కార్యకర్తలు గందరగోళం సృష్టించారని టీఎంసీ ఆరోపించింది. సితాల్‌కుచిలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ మద్దతుదారులు దౌర్జన్యానికి తెగబడి ఓటర్లను సైతం బెదిరించారని టీఎంసీ నేతలు ఆరోపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

## అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పకడ్బందీగా లెక్కించాలి

ఎన్నికల పరిశీలకులు.




**సిద్దిపేట ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పగడ్బందీగా లెక్కించాలని 06 మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లోక్సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం సందర్శించి ఎక్సైజ్ , ఇన్కమ్ టాక్స్ అధికారులు ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు, ఎస్ఎస్ టి తదితర నిగా బృందాల ద్వారా సీజ్ చేసిన అక్రమ నగదు, లిక్కర్ రవాణా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బృందాలన్నీ ఎన్నికల నిబంధన ప్రకారం పగడ్బందీగా పనిచేసి లోక్సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు. అలాగే ఎన్నికలలో మద్యం, లిక్కర్ ప్రభావం చూపకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండెన్స్ అబ్జర్వర్లు ఫీల్డ్ విజిట్ చేసి ఎస్ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాల పనితీరును పర్యవేక్షించాలని వారి వద్ద గల రికార్డులను పరిశీలించి అక్రమంగా తరలించే మద్యం, మనీ గుర్తించి సీజ్ చేసేలా చూడాలని అన్నారు. అదేవిధంగా వీడియో సర్వేలను టీం లో ద్వారా సేకరించిన ఎన్నికల ర్యాలీలు, సభలు సమావేశాల సందర్భంగా ఉపయోగించిన వస్తువులను వీడియో యు వింగ్ టీం ద్వారా గుర్తించి ఎలక్షన్ కమిషన్ రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలని, ఎక్స్పెండిచర్ షాడో రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్ మరియు ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్ పరిశీలించి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు మరియు పెయిడ్ న్యూస్ లను గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా సి విజిల్, 1950 కాల్ సెంటర్, ఎఫ్ఎస్ టి వెహికల్ జిపిఎస్ మంటరింగ్ సిస్టం లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం .మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్ ఇంటింటెంట్ శ్రీనివాస్ మూర్తి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, డిపిఆర్ఓ రవికుమార్, సమాచార శాఖ డీఈ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి

### సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

40 మంది ఆటో కార్మికులు చనిపోయిన పట్టించుకొలె కనీసం పరామర్శించని ప్రభుత్వం సంవత్సరానికి 12 వేలు, నెలకు జీవన భృతి ఇవ్వాలని అసెంబ్లీ లో కొట్లాడిన నోరుమేదపని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో 6లక్షల మంది ఆటో కార్మికులను కాపాడాలిసిన ప్రభుత్వం రోడ్డున పడేసింది అని కేంద్రం లోని బీజేపీ పార్టీ పెట్రోల్ డిజిల్ ధరలు పెంచి మన నడ్డివిరిచింది రెండు జాతీయ పార్టీ లు ప్రజలకు మోసం చేసినయే మెదక్ బీజేపీ అభ్యర్థి అబద్దాల తో గెలిచిండు మాటలతో మభ్య పెట్టిండు సిద్దిపేట అభివృద్ధి పై అక్కసు వెళ్ళబుచ్చిండు కాంగ్రెస్ మోసం బీజేపీ అబద్దాలను ఓటు తో వారికి బుద్ది చెప్పాలి సిద్దిపేట కు వచ్చే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ బీజేపీ మోసాలు అబద్దాలు తెలియ జేయాలి ఆటో కార్మికుల జీవితాలను రోడ్డునా పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి ఓటు తో బుద్ది చెప్పాలి మెదక్ గులాబీ జెండా అడ్డా మన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం ఆటో కార్మికులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాన్ఫరెన్స్ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే నే మోసం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కష్టాలు అనే మాటకు నిదర్శనం మన కళ్ళ ముందు ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు సిద్దిపేట లో శుక్రవారం రోజున ఆటో

పుట్ట మొన్నటి ఎన్నికల్లో దుబ్బాక లో బండకేసి కొట్టారు సిద్దిపేట అభివృద్ధి ని కళ్ళలో పెట్టుకున్నాడు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి వీర్చింది బీజేపీ ప్రభుత్వం 60రూ ఉన్న పెట్రోల్ డీజిల్ ను 100 రూపాయలు చేసింది, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది పాలు పెరుగు ఉప్పు పప్పు మీద జి ఎస్టీ వేసింది, సంవత్సరాలనికి 2కోట్లు ఉద్యోగాలు వేస్తాం అన్నారు బ్యాంక్ ఖాతాల్లో 15లక్షలు వేస్తా అన్నారు నల్ల చట్టాలు తెచ్చి ఆగం చేసారు దళిత బీసీ మైనార్టీ వర్గాలను మోసం చేసింది ఈ బీజేపీ ప్రభుత్వమన్నారు ఇప్పుడు నిలబడ్డ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యే గా అబద్దాలతో గెలిచాడు ఎడ్లు నాగలి ఇస్తా అన్నాడు నిరుద్యోగులకి జీవన భృతి ఇస్తా అన్నాడు టెక్స్ టైల్ పార్క్ తెస్తా అన్నాడు ఇలాంటి అబద్దాలు అడి గెలిచి ఒక్క పని చేయాలె ప్రజలని మోసం చేసిండు మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారు సిద్దిపేట అభివృద్ధి పై నిత్యం కండ్ల మంట పెట్టుకున్నాడు అలాంటి వ్యక్తి ని మనం గెలిపించుకుందామా ఆలోచించండి కెసిఆర్ పేద ప్రజల పాలిట దేవుడు అన్ని చేసిండు అండగా నిలిచిండు పేదల ప్రజలకు అండ మన అభ్యర్థి వెంకట్రామ రెడ్డి సిద్దిపేట పేరుని గౌరవాన్ని మరింత పెంచాలి ఈ రెండు జాతీయ పార్టీ లు ప్రజల్ని మోసం చేసి



అధికారం లోకి వచ్చి వీర్రవిగుతూన్నా వీళ్ళను భూమి మీదకు తేవాలి అంటే ఓటుతో బుద్ధి చెప్పాలి అని మెదక్ జిల్లా గులాబీ జెండా అడ్డా గులాబీ జెండా కు ప్రాణం పోసిన గడ్డ మన సిద్దిపేట మన మెదక్ మెదక్ బి అర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాం రెడ్డి ని గెలిపించుకోవాలి మన అధికారిగ పేద ప్రజలకు సహాయం చేసిన వ్యక్తి గా అందుబాటులో ఉంటాడు మే 13 న జరిగే ఎంపీ ఎన్నికలలో కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని తెలిపారు

## బీఅర్ఎస్ పార్టీ నుంచి నామినేషన్ వేసిన బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ఎంపీ అభ్యర్థిగా బీ అర్ ఎస్ పార్టీ నుంచి.

బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఇష్ట దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అంతకు ముందు తన నివాసం నుండి బయలుదేరి మార్గమధ్యంలో మహాలక్ష్మి నగర్ బ్యాంకు కాలనీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దగ్గర నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్త, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, మాజీ ఎమ్మెల్యే విజీ గౌడ్, ధర్పల్లి జడ్పీటిసి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## పసుపు రైతులతో కలిసి నామినేషన్ వేసిన ఎంపి అరవింద్



**పసుపు రైతులు చెందాలు వేసుకొని నామినేషన్ రుసుము చెల్లించారు..**
**వారికి పేరుపేరున ధన్యవాదాలు..**
**ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్..**
**భారత దేశాన్ని ఫూడ్ ప్రాసెసింగ్ హబ్ గా తీర్చిదిద్దాలని భారతీయ జనతా పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది..**

**నిజామాబాద్, ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్)**

బిజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ శుక్రవారం పసుపు రైతులతో కలసి శుక్రవారం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

భారత దేశాన్ని ఫూడ్ ప్రాసెసింగ్ హబ్బుగా తీర్చిదిద్దాలని భారతీయ జనతా పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని అందులో భాగంగా అన్ని రకాల పంటలకు ఉత్పత్తి ప్రాసెసింగ్, ప్యాకింగ్, స్టోరేజ్ తోపాటు వాల్యూ యాడెడ్ లో భాగంగా మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇచ్చే యోచనలో ప్రధాని నరేంద్ర మోది సర్కారు ముందుకు సాగుతుందని నిజామాబాద్ ఎంపీ, బిజెపి ఎంపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు.తాను నామినేషన్ వేయడానికి పసుపు రైతులు చెందాలు వేసుకొని నామినేషన్ రుసుము చెల్లించారని వారికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జిల్లా పసుపు రైతుల దశాబ్దాల కల నేడు నెరవేరిందని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం చెరుకు, వరికి ప్రసిద్ధి అని, ఆర్మూర్ విత్తనాలకు పసుపు, కోరుట్ల పసుపు, చెరుకు, జగిత్యాల మామిడి పంటకు ప్రసిద్ధి అన్నారు

పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మంచి ధర వస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరింత వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. గతంలో పసుపు బోర్డు తెస్తామని, చెరుకు ఫ్యాక్టరీ తెరిపిస్తామని రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేశాయని, చెరుకు ఫ్యాక్టరీలను ప్రారంభించే సత్తా కేవలం బిజేపికే ఉందన్నారు. ఆర్మూర్ ను విత్తన భాండాగారం చేస్తామన్న పాలకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ఆర్మూరు విత్తన భాండాగారం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. భారతదేశాన్ని ఫూడ్ ప్రాసెసింగ్ హబ్ గా తీర్చిదిద్దడానికి బిజెపి పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాకింగ్, స్టోరేజి, వ్యాల్యూ యాడెడ్ సేవలు తీసుకొస్తుందని వ్యాల్యూ యాడెడ్ సేవల్లో మహళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తామని దీని వలన ఉపాధి అవకాశాలు మెండుగా పెరుగుతాయన్నారు. గల్ఫ్ లో ఇరుక్కొని కుటుంబాలకు దూరంగా ఉన్న వారిని గల్ఫ్ నుండి తీసుకొచ్చి వారి కుటుంబాలకు దగ్గర చేస్తామన్నారు.



# అకాల వర్షం.. పంటలకు నష్టం



రాజాపేట, ఏప్రిల్ 19: రాజాపేట మండలంలోని సింగారం, జాల, కొత్తజాల, పాముకుంట, కుర్రారం, గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. సింగారంలో పది నిమిషాల పాటు వడగండ్లు కురిశాయి. ఈదురు గాలులతో ఆయా గ్రామాల్లో మామిడి తోటలు నష్టం వాటిల్లింది. మామిడి కాయలు రాలి పోయాయి. అదే విధంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పండడంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. ధాన్యపు కొను గోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసిపోయింది. వడగండ్లు కురిసిన ప్రాం తాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సందర్శించి రైతులను పరామర్శించారు. ప్రభుత్వం ఆధుకోవాలని డిమాండ్ చేశారు.

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో...

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రాశుల కిందకు వర్షపు నీరు చేరడంతో పాక్షికంగా ధాన్యం తడిసింది. 181మంది రైతులు యార్డులో ధాన్యం రాశులు పోశారు. యార్డులోని రేకుల షెడ్లు, మడిగెల సముదాయం పై నుంచి జారీ పడిన వర్షపు నీరు రాశుల కిందకు చేరడంతో కొంత మేరకు ధాన్యం తడిసింది. తూకాలు వేసిన ధాన్యం బస్తాల కిందికి సైతం వర్షపు నీరు చేరడంతో తడిసిపోయాయి. ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో ధాన్యం రాశులకు టార్పాలిన్ కవర్ లను కప్పి గాలికి లేచి పోకుండా బండరాళ్లు ఉంచారు. ధాన్యం రాశుల కిందకు వర్షపు నీరు చేరకుండా వరి పంట తాలును చుట్టూ కట్టగా వేశారు. ఆకాశంలో కమ్ముకున్న మబ్బులను చూసి రైతు లు ఆందోళనగా యార్డులో తిరగడం కనిపించింది. చౌటుప్పల్ మం డలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకాలను వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కంది లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ప్రజలు ఊరట చెందగా, రైతులలో ఆందోళన అలముకుంది. కొద్ది రోజులుగా భగభగ మండే ఎండలతో తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలకు అకాల వర్షంతో కొంత ఉపశమనం లభించింది. సుమారు 20నిమిషాల పాటు కురిసిన వర్షానికి రోడ్ల పై నీరు నిలిచింది. ఇళ్లపై నుంచి జారి పడే వర్షపు నీటిని పట్టుకునేందుకు బకెట్లను పెట్టుకున్నారు. 20నిమిషాల పాటు కురిసిన వర్షానికి వాతావ రణం ఒక్కసారిగా చల్లబడింది. ఇళ్ల లోని పండ్ల చెట్లు, పూల మొక్కలకు కొంత తేమ లభించింది.

# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

యాసంగి వరి కోతలు, ధాన్యం కొనుగోళ్లు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. గడిచిన నాలుగైదు రోజులుగా కోతలు ముమ్మరం కావడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎక్కువగా వస్తున్నది. రైతులు పండించిన ధాన్యాన్ని అంతటిని కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. గతంలో మాదిరిగానే ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 341 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని నిర్ణయించారు. ఈ కేంద్రాలన్నిటినీ ఇప్పటికే ప్రారంభించగా ఇప్పుడిప్పుడే కోతలు ముమ్మరం కావడంతో ఇప్పటి వరకు కేవలం 203 కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. కేంద్రాలకు వరి ధాన్యం వచ్చిన వెంటనే మిగతా అన్ని కేంద్రాల్లో కూడా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ యాసంగిలో 2.50 లక్షల ఎకరాల వరిసాగు చేయగా 6.33,943 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇందులో 2,51,099 మెట్రిక్ టన్నుల ధాన్యం విత్తనపంట కావడంతో ఆ ధాన్యాన్ని ఆయా కంపెనీలే కొనుగోలు చేస్తాయి. ప్రధానంగా హుజురాబాద్ రెవెన్యూ డివిజన్‌లో రైతులు విత్తన పంటను ఎక్కువగా సాగు చేశారు. మరో 2,307 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు స్వంత అవసరాలకు తమ వద్దే ఉంచుకుంటారని, సుమారు 30,500 మె.ట. ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేస్తారని అంచనా వేశారు. ఈ ధాన్యం పోను 3,50,000 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని భావించి వాటిని ఖరీదు చేయడానికి ఏర్పాట్లు చేశారు.



జిల్లా వ్యాప్తంగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు 238 కేంద్రాలను, డిసిఎంఎస్ 47, హాకా ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 32 ఐకేపీ, 143 ప్యాక్స్, 25 డిసిఎంఎస్, మూడు హాకా కేంద్రాలలో ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం వరకు ఈ కొనుగోలు కేంద్రాలలో 2,325 మంది రైతులకు చెందిన 14,376 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ 31.67 కోట్లు. వీరిలో 596 మంది రైతులకు సంబంధించిన 3,438 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలను కంప్యూటర్లలో నమోదు చేశారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల నుంచి 443 మెట్రిక్ టన్నుల ధాన్యం తమకు అందినట్లు మిల్లర్లు సమాచారం ఇవ్వగా 348 మె.ట. ధాన్యానికిగాను 77 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లర్లకు ధాన్యం చేరగానే వెంటవెంటనే డబ్బు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పెరిగిన విమానయానం

**విశాఖ నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 25,00,654 మంది ప్రయాణం**

**2023-24లో 27,84,428**

**10.19 శాతం పెరిగిన ప్రయాణికులు**

**వారం రోజుల్లో మలేషియా విమానం**

విశాఖపట్నం విమానాశ్రయం పురోభివృద్ధి సాధిస్తోంది. గత ఏడాది కాలంలో ప్రయాణికుల సంఖ్య 10.19 శాతం పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 25,00,654 మంది ప్రయాణం చేయగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 27,84,428కి పెరిగింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 2,85,974 మంది ప్రయాణికులు పెరిగారు. అంటే సగటున నెలకు 23,831 మంది, రోజుకు 794 మంది అధికంగా ప్రయాణించారు. గత ఏడాది మే నెలలో అత్యధికంగా 2,90,182 మంది ప్రయాణించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో 1,91,189 మంది ప్రయాణించారు. వాస్తవానికి నవంబరు నుంచి మార్చి 31 వరకు రన్‌వే రీ సర్ఫేసింగ్ పనుల వల్ల రాత్రి 8 నుంచి ఉదయం 7 గంటల వరకు విమానాల రాకపోకలు రద్దు చేశారు. దాంతో పలు సర్వీసులు రద్దయ్యాయి. అందువల్ల ప్రయాణికుల సంఖ్య కొంత వరకు తగ్గింది. లేదంటే ఇంకా ఎక్కువ మంది ప్రయాణించి ఉండేవారని ఏపీ విమాన ప్రయాణికుల సంఘం ప్రతినిధులు నరేశ్‌కుమార్, కుమార్‌రాజా, వర్మలు తెలిపారు. అలాగే వారం రోజుల్లో మలేషియాకు అంతర్జాతీయ విమానం అందుబాటులోకి రానుందని చెప్పారు.

కొత్త సౌకర్యాలు

విమానాశ్రయంలో కొత్తగా ఇన్‌లైన్ బ్యాగేజ్ స్క్రీనింగ్ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. అలాగే డిజి యాత్ర సర్వీసును ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనివల్ల ప్రయాణికులకు నిరీక్షించే సమయం తగ్గుతుంది. ఆధార్ వెరిఫికేషన్ పనులన్నీ వేగవంతంగా పూర్తయి వెయిటింగ్ లాంజ్‌కి త్వరగా వెళ్లిపోవచ్చు.




# ఎండకాలం ప్రత్యేక రైళ్లు

**ఎస్సీఆర్ ఆధ్వర్యంలో 1079 ట్రిప్పులు**

**ఇండియన్ రైల్వే ఆధ్వర్యంలో 9,111..**



ఎండకాలం దృష్ట్యా ఏప్రిల్, మేలో కలిపి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో దాదాపు 1079 ప్రత్యేక రైళ్ల (ట్రిప్పులు)ను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ రైల్వే ఆధ్వర్యంలోనూ దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా 9,111 ట్రిప్పు లు నడుపుతున్నామని, 2023లో 6,369 ట్రిప్పులు నడిపితే ఈ సారి 2,742 ట్రిప్పులు అదనమని పేర్కొన్నారు.

ట్రాక్ పునరుద్ధరణలో రికార్డు..

2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రైల్వే ట్రాక్ పునరుద్ధరణలో దక్షిణ మధ్య రైల్వే జోన్ నెట్‌వర్క్ రికార్డు సృష్టించినట్లు అధికారులు వెల్లడించారు. ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 649 కిలోమీటర్ల మేర ట్రాక్ పునరుద్ధరణ పూర్తి చేశామని, 2022-23లో 448 కిలోమీటర్ల మేర పునరుద్ధరణ కాగా ఈ సారి 45 శాతం అధికంగా పూర్తి చేసినట్లు తెలిపారు.

జూన్ 15 వరకు ప్రత్యేక రైళ్లు

దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి జూన్ 15 వరకు ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. మైసూర్-ముజఫర్‌పూర్, బెంగళూరు-మాల్దాటౌన్, బెంగళూరు-బీదర్ మధ్య ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు కొనసాగిస్తాయన్నారు.

# రెండో రోజు 57 నామినేషన్లు

**అత్యధికంగా సికింద్రాబాద్, నిజామాబాద్‌లో ఆరు చొప్పున దాఖలు**





హైదరాబాద్, : రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల పర్వం కొనసాగింది. శుక్రవారం నాడు 57 నామినేషన్లు 69 సెట్లతో దాఖలయ్యాయని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. అత్యధికంగా సికింద్రాబాద్, నిజామాబాద్‌లలో ఆరుగురు, భువనగిరి, మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్‌లో ఐదుగురు నామినేషన్లు సమర్పించారు. మహబూబాబాద్, నల్లగొండ, మెదక్‌లో నలుగురు.. పెద్దపల్లి, జహీరాబాద్, చేవెళ్ల, వరంగల్‌లో ముగ్గురు.. హైదరాబాద్‌లో ఇద్దరు.. ఖమ్మం, నాగర్ కర్నూలు, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఒక్కరు నామినేషన్లు దాఖలు చేశారు.

రెండు రోజుల్లో మొత్తం 98 మంది అభ్యర్థులు 117 సెట్లు రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్‌ఖాన్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. మహబూబ్‌నగర్ స్థానానికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి తరపున ప్రతిపాదకులు టి.శ్రీధర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నిజామాబాద్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్లు దాఖలు చేశారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ సికింద్రాబాద్ అదనపు కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

# నేడు ,రేపు మంటలే

**ఎల్లుండి నుంచి వానలు**

**ఇప్పటికే 45 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు**

**మరో రెండు డిగ్రీలు పెరిగే అవకాశం**

**ఉదయం 10 నుంచి సాయంత్రం వరకూ ఇంటిలోనే జనం**

**20వ తేది నుంచి పలు జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు**





తెలంగాణలో తీవ్ర ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించే వార్తను హైదరాబాద్ వాతావరణ శాఖ తెలియజేసింది. ఎల్లుండి నుంచి ఐదు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రానున్న 48 గంటల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చని పేర్కొంది. అలాగే నేడు,రేపు మరికొన్ని జిల్లాల్లో వడగాడ్పులు వీస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు వచ్చే ఐదు రోజులపాటు ఉండే వాతావరణ పరిస్థితులపై శుక్రవారం బులెటిన్ విడుదల చేసింది.

నల్గొండలో 45.2డిగ్రీల ఉష్ణోగ్రత

నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండల కేంద్రంలో మాడు పగిలేంతగా ఎండప్రభావం కనిపించింది. గురువారం రాష్ట్రంలోనే అత్యధికంగా 45.2డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణశాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను దాటి, తీవ్రస్థాయిలో వడగాల్పులు వీస్తున్నాయి.

రెండు రోజులూ మంటలే%ా

%వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడా వడగాడ్పులు వీచే అవకాశం. రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు పెరగొచ్చు. ఇప్పటికే 43 డిగ్రీలు ఉష్ణతాపం ఉండగా అది 46 డిగ్రీలకు చేరుకోవచ్చని పేర్కంది..

ఆదివారం నుంచి వర్షాలు కురిసే జిల్లాలు

నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఆదివారం అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవొచ్చు.

22, 23 తేదీల్లో వర్షాలు పడే జిల్లాలు

ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడొచ్చు. మిగతా రెండు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.

# వృద్ధురాలి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరి అరెస్టు

జనగామజిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 19: మండలంలోని ఫతేషాపూర్ గ్రామానికి చెందిన వయోవృద్ధురాలు ఎండి. విజాన్ని (82) ఆత్మహత్యకు కారణమైన సఫియాబేగం, జమీల్ పాషా అనే ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. పతేషాపూర్ గ్రామానికి చెందిన ఎండి. విజాన్నికి కొడుకు ఆఫ్టల్ మియాతో పాటు కుతూరు గౌసియా బేగం ఉన్నారు వృద్ధురాలైన విజానికి ఆఫ్టల్ మియా బార్య సపియా బేగం, అతని కుమారుడు జమీల్ పాష అన్నం పెట్టకుండా తిట్టి ఇం కా ఎందుకు బతుకుతున్నావు.. చావమని వేదింపులకు గురి చేయగా పతేషాపూర్ గ్రామ శివారులో ఈ నెల 13న పురుగుల మందు తాగి ఆత్మహత్యయాత్నానికి పాల్పడింది. వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు ఆత్మహత్యకు కారణమైన సఫియా బేగం,జమీల్ పాషాను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- సబ్ సెంటర్ల తనిఖీ





రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్) ప్రభుత్వ దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్,ముచ్చర్లలోని ఆరోగ్య సబ్ సెంటర్లను కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సముద్ర లింగాపూర్ వైద్య కేంద్రాం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక దంత వైద్య శిమిరము మరియు రోగులకు అందిస్తున్న సేవలు,ఓపీ రిజిస్టర్,మందుల నిల్వలు పరిశీలించారు.రోగులకు అందిస్తున్న సేవలు,టీకాల పంపిణీ,ఆయా సెంటర్ల పరిధిలో షుగర్,బీపీ,ఎనీమియా,క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు,గర్భిణులకు పరీక్షలు, కాన్పుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు,డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత,ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి,మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు,ఎంఎల్ హెచ్ పీలు శివాని,వనజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సమిష్టి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించరు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాప్స్ కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు హాజరయ్యారు వారికి సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశ్వబ్రాహ్మణ సమిష్టి సంఘం సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రఘునాథపల్లి లో శ్రీ విజయదుర్గ మాతా పండుగ తేదీల ఖరారు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 19: మండల కేంద్రంలో రెండవ సారి నిర్వహించే విజయదుర్గ మాతా పండుగ ఉత్సవాల తేదిలను అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్ ముందు శుక్రవారం జరిగిన సమావేశంలో ఖరారు చేశారు. విజయదుర్గ మాతా ఉత్సవాలను మే నెల 3వ తేది నుండి 5వ తేది వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని అఖిలపక్షం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అఖిలపక్షం ఏర్పాటు చేసిన సమావశంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణికంఠ ) ఎంపీటీసీ ఉషరవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి. బాషమియా, బీఆర్ఎస్ నాయకుడు గూడ కిరణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, రాఘవ రెడ్డి, చీమలపాటి రవిందర్, దుబ్బాక నాగేష్, రంగు రాజు, యాకయ్య, శ్రీహరి, అన్వేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం




శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 19(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా నాయకుడు మర్రి వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గద్దె దింపుటకు కేసిఆర్ వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడమని గుర్తు చేశారు.నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ప్రజలకు,రైతులకు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగల కు తగులుతున్న హరితహారం మొక్కలు



శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 19(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో జాతీయ రహదారి పక్కన ప్రధాన వీధి వెంట విద్యుత్ లైన్ లకు నాడు నాటిన హరితహారం మొక్కలు ఏపుగా పెరిగి,నేడు విద్యుత్ తీగల కు తగులుతున్నవి.గాలి వీచినప్పుడు చెట్ల కొమ్మలు తీగలకు తగిలి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.విద్యుత్ దీపాలను గ్రామపంచాయతీ సిబ్బంది పలుమార్లు సవరించిన,గాలి విచినప్పుడు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ దీపాలు ఎగిరిపోవడం జరుగుతుంది.విద్యుత్ దీపాలు కోల్పోవడంతో జాతీయ రహదారి, వీధి గుండా చీకటిమయం ఏర్పడుతుంది.జాతీయ రహదారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయని,ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చాలాకాలంగా సమస్య ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు.విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి చెట్ల కొమ్మలు తొలగించాలని గ్రామ ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

# ఘనంగా బుద్వేల్ కోట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 19/ అక్షరం న్యూస్ :

బుద్వేల్ కోట మైసమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేద పండితుల మంత్రోచ్ఛల మధ్య హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హెూమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెూమాలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హెూమం పూజలను కొనసాగించారు. మూడు రోజులపాటు ఈ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాలు కొనసాగనున్నాయి. 21 వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శనివారం చండీ హెూమం నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేపట్టారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా దేవాలయంతో పాటు స్థానిక బస్తీలను వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు ఇబ్బంది పడకుండా దేవాలయ కమిటీ నిర్వాహకులు తగు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి : స్వీప్ నోడల్ ఆఫీసర్ శరత్‌చంద్ర






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :

ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐవోట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇన్ఫాంట్ జీసస్ జూనియర్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ బి. సుమన్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, సీనియర్ లెక్చరర్ అనిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో రెండవ రోజు మూడు నామినేషన్లు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ : పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గానికి సంబంధించి రెండవ రోజు శుక్రవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బీఎల్ ఎఫ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఎంసీపీఐ(యూ) పార్టీ అభ్యర్థిగా వనం సుధాకర్, ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ అభ్యర్థిగా ముహమ్మద్ చాంద్ పాషా, భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ప్రతిపాదకులు మేకల భిక్షపతి నామినేషన్ వేశారని వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజు కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

# ఎమ్మెల్యే పార్టీ మార్పు సంకేతాలతో ఆందోళనలో పాత కాంగ్రెస్ నాయకులు

- ఇప్పటి వరకు ప్రత్యర్థుల్లా పోరాడి కలిసి పని చేస్తారా అనే సందేహాలు
- స్థానిక ఎన్నికల్లో తమ భవితవ్యం ఏంటనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్న పాత నాయకులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 18/ అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ కంచుకోట రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడు ఇప్పటికి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ తరుణంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాల పరిధిలో ఆయనకంటూ ప్రత్యేక అభిమానులు, అనుచర ఘనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పార్టీ మార్పుపై వస్తున్న ఊహగానాలతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అలజడి మొదలైంది. నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పార్టీపైనే ఆశలు పెట్టుకొని పని చేస్తున్న నాయకులు ఎమ్మెల్యే వస్తారన్న ఊహగానాల మధ్య కాస్త నిరాశ చెందుతున్న అనిపిస్తుంది.

నియోజకవర్గం పరిధిలో ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు, కింది స్థాయి కార్యకర్తలు పార్టీలోకి వచ్చే ఎమ్మెల్యే కేడర్‌తో సమన్వయం చేసుకొని పని చేస్తారా అనే సందేహాలు నియోజకవర్గం ప్రజల్లోనూ కలుగుతున్నాయి. గతంలో ప్రత్యర్థులుగా పోరాడి ఇప్పుడు తిరిగి ఒకే పార్టీ కోసం పనిచేస్తారా అనే కోణంలో అందరూ చర్చించుకుంటున్నారు. ప్రధానంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎప్పటి నుంచో పార్టీ తరపున పోటీ చేయాలని ఆశలు పెట్టుకున్న నాయకులు ఇప్పుడు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. పార్టీ మార్పుపై ఎమ్మెల్యే, ఆయన అనుచరులు సంకేతాలు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పని చేస్తున్న పాత కాంగ్రెస్ నాయకులు తమ సీటు పరిస్థితి ఏంటి అనే మీమాంసలో పడ్డారు. చూడాలి మరి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారితే ఎంత మంది భవితవ్యం మారనుందో.

## క్యాన్సర్ బాధితులకు వసుధ ఫౌండేషన్ చేయూత

**ఏఎస్పీ చేతుల మీదుగా చెక్కుల అందజేత**






భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 19 /అక్షరం న్యూస్ : క్యాన్సర్ తో బాధపడుతున్న ఇరువురికి వసుధ ఫౌండేషన్ చేయూత నందించింది. భద్రాచలం కు చెందిన ఆ ఇరువురు తమకు ఆర్థిక సాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించారు. దీంతో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు కు వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు సమాచారం అందించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సూచన మేరకు భద్రాచలం కు చెందిన షేక్ ఖాసీం కు పదివేల రూపాయలకు చెక్కును ఆమె కుమారుడి కి భద్రాచలం ఏ ఎస్పి పరితోష్ పంకజ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కే చెందిన అహమ్మద్ ఉన్నిసా బేగం కు సైతం రూ.పదివేల విలువైన చెక్కును ఆమె బంధువులకు ఏ ఎస్ పి పరితోష్ పంకజ్,వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు లు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యా వైద్య విభాగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు,ఎస్ఏ షరీఫ్ పాల్గొన్నారు.

## పురోహితుల క్యాలెండర్ ఆవిష్కరించిన అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు

**నిత్య వైష్ణవ అర్చక పురోహితులను ప్రభుత్వం గుర్తించాలి.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 19 /అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నిత్యవైష్ణవ అర్చక,పురోహితుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు తెలుగు సంవ త్సరాది ఉగాది పండుగతో నూతనంగా రూపొం దించిన క్యాలెండర్ ను భద్రాచలంలో శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భం గా అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిత్యవైష్ణవులను గుర్తిం చాలని,జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన దాసులు, మాలదాసరి మిత అయ్యాళ్ వార్ గ్రామా లలో వైష్ణవ దేవాలయాలు నిర్మించి అర్చ కులుగా నియమించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పంచలోహ ఉత్సవ విగ్ర హాలు ఇచ్చి సనాతన హిందూ ధర్మాలను పరిరక్షించాలని కోరారు.మా కుల వృత్తిని అర్చకులు,పురోహితులు,హరికథలు,బుర్రకథలు,వీధి నాటకాలు, భాగోతాలు,హరి దాసు తత్వం నిర్వహిస్తూ హరినామ స్మరణ చేస్తూ సనాతన హిందూ ధర్మాల ను కాపాడుతూ వస్తున్న నిత్య వైష్ణవ పురోహితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.కులవృత్తిని జీవనాధారం చేసు కుని జీవిస్తున్న మా పురోహితులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు యర్నం శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి తుమ్మ కొమ్మ వెంకటేశ్వర్లు,డివిజన్ కార్యదర్శి దాసెం మహేష్,చెవుల కృష్ణ,గాయని జానకి, పందిళ్ళపల్లి జీవన శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల క్రిష్ణయ్య



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్ 19/ అక్షరం న్యూస్: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఇరుగురాల క్రిష్టయ్యను నియమిస్తూ జాతీయ కమిటీ నాయకులు నియామక పత్రం అందజేశారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జాతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ ల సూచన మేరకు ఇరుగురాల కృష్ణయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తున్నట్లుగా జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు. ఇరుగురాల కిష్టయ్య గత 20 సంవత్సరాలుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అంబేద్కర్ యువజన సంఘాలలో వివిధ హోదాలలో పనిచేశారు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కలవల రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జేరిపోతుల మహేందర్, జిల్లా ఇన్చార్జి, వంతల సంపత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నాళ్ళు ఈ హత్యా రాజకీయాలు

- ఇకనైనా ఆదివాసీ నాయకులు కళ్ళు తెరవాలి.
- అగ్రవర్ణ పార్టీల జెండాలు వదిలేయాలి.
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 19/ అక్షరం న్యూస్ : ఎటపాక మండలం కన్నాయిగూడెంలో ఆదివాసి నాయకుడు వర్షా బాలకృష్ణను అతికిరాతకంగా దారుణం గా హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని ఆ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి సన్క్షమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ గత కొంతకాలంగా అగ్రవర్ణాల దోపిడి పైన రాజకీయ పెత్తనం పైన ప్రశ్నిస్తున్న వర్షా బాలకృష్ణను టార్గెట్ చేసి పథకం ప్రకారం ఆదివాసి నాయకున్ని అగ్రవర్ణాల దోపిడి మూకలు రాత్రి సమయంలో పథకం ప్రకారం బండతో తలమీద వేసి చంపారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసీలు తమ చట్టాలను అగ్రవర్ణాలు చేతుల్లోకి తీసుకోవటం సహించని ఆదివాసీ నేతలు తిరుగుబాటు చేస్తుంటే తమ చెప్పు చేతుల్లో ఉన్న ఆదివాసీలు తిరుగుబాటును సహించ లేక రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేక దురుద్దేశంతో కుట్రలు బన్నీ ఆదివాసులతో మంచి గ ఉంటూ బాబాయ్ పిన్ని అక్క తమ్ముడు బావ బామ్మర్ది అంటూ వరుసలు కలుపుకొని నమ్మించి ఆదివాసి సంస్కృతిని సంప్రదాయాలను చట్టాలను నట్టేట ముంచుతున్నారని అగ్రవర్ణాల తీరును ఎండ కడుతున్న బాలకృష్ణ ను నమ్మించి హతమార్చారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆదివాసీలు అక్రవర్ణాల ఆదిపత్య కులాల ధోరణి నీ పసిగట్టాలని ఎవరి మాటలు వెనుక ఏ వర్గ ఏ జాతి ప్రయోజనాలు దాగున్నాయో తెలవనంతకాలం మోసపోతూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు అగ్రవర్ణాల జెండాలు మోస్తూ వాళ్లని పల్లకి ఎక్కిస్తున్నామని ఆదివాసీలు బోయలు గానే మిగులుతున్నారని ఇది గ్రహించనంత కాలం జాతి మనకొడకే ప్రమాదమని ఆమె హెచ్చరించారు. ఆదివాసి నాయకులు కలసికట్టుగా జాతి రక్షణకు సామాజిక రాజకీయ రంగాల్లో స్వయం ప్రాతిపదికను కలిగి ఉండాలని బాలకృష్ణ లాంటి నాయకులను కోల్పోకుండా సంఘటితంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

# తగిన ఆధారాలు చూపితేనే అనుమతి

## ఎన్నికల పరిశీలకుడు రామ్ కుమార్ గోపాల్





భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 19/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నందున అభ్యర్థులు కానీ ప్రజలు కానీ ప్రయాణం చేసేటప్పుడు 50 వేలకు మించి నగదు మరియుపదివేల మించి వస్తు సామాగ్రి తగిన ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్లకూడదని, తగిన ఆధారాలు చూపితేనే వారికి అనుమతి ఇవ్వాలని వ్యయం ఎన్నికల పరిశీలకుడు రామ్ కుమార్ గోపాల్ సంబంధిత వి వి టి. వి ఎస్ టి. ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి. ఎం సి సి బృందం వారికి తెలిపారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రతిక్ జైన్, మరియు భద్రాచలం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు, ఏ ఎస్ పి పారితోజి పంకజ్ బోర్డర్ చెక్పోస్టుల దగ్గర మరియు సర్వే బృందాలతో తీసుకోవలసిన ప్రత్యేక చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ స్థానం కొరకు పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ, కార్యకర్తలు కానీ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్న వాహనము, సభలు సమావేశాలు ఏర్పాటు చేయాలన్న, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అనుమతి లేకుండా ఎవరైనా సభలు సమావేశాలు, ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తే సర్వే బృందాలు తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టి ఆ విషయాన్ని సంబంధిత నోడల్ ఆఫీసర్ కి తెలియజేయాలని, దానికి సంబంధించిన జరిమానా జిల్లా కలెక్టర్ నిర్ధారిస్తారని అన్నారు. అలాగే రాజకీయ ప్రజాప్రతినిధులు ఏవైనా కరపత్రాలు గాని, ప్రచురణ చేయించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, వాహనాలపై ప్రచారం చేస్తే వాహనం యొక్క నంబర్ ప్లేట్ కనిపించేలా వాహనాన్ని ప్రచార రథంగా అనుమతి తీసుకొని ప్రచారం చేయాలని అన్నారు. బోర్డర్ చెక్పోస్ట్ ల దగ్గర పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, సర్వే లైన్ బృందం, వీడియో సర్వే బృందం, మోడల్ కోడ్ బృందం యొక్క నిఘ చాలా ప్రతిష్టంగా ఉండాలని, ఎవరైనా వ్యక్తులు ఇతర పార్టీలపై అనవసర విషయాలు మాట్లాడిన అలాగే అనుమతి లేకుండా ప్రచారం చేసిన తప్పనిసరిగా వీడియో సర్వే బృందం వీడియో తీసి నోడల్ ఆఫీసర్ కి అందజేయాలని, అనంతరం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పినపాక నియోజకవర్గం లో మొరంపల్లి బంజర, ఏడూల బయ్యారం, గుండాల క్రాస్ రోడ్ లో బోర్డర్ చెక్పోస్టులు ఏర్పాటు చేశామని 24 గంటలు సిబ్బంది ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని ఏ ఈ ఓ అబ్జర్వర్ కి తెలిపారు. అలాగే భద్రాచలం నియోజకవర్గం లో సారపాక, చర్ల రోడ్డు, కూనవరం రోడ్డులో బోర్డర్ చెక్పోస్టులు ఏర్పాటు చేశామని ఏ ఈ ఓ అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏ ఈ ఓ కార్యాలయాన్ని మరియు సార్పాక బోర్డర్ చెక్ పోస్ట్ ను ఎన్నికల వ్యయపరిశీలకుడు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ దామోదర్ రావు నోడల్ అధికారి ఎస్టి ఖుర్షద్, పినపాక ఎఇఓ విద్యాధరరావు భద్రాచలం వెలుపుల శ్రీనివాసరావు మరియు వివిధ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# మానుకోట కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్ళిన భద్రగిరి కాంగ్రెస్ శ్రేణులు..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 19/ అక్షరం న్యూస్ :

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వెంట మానుకోట కి తరలి వెళ్లారు. టిపిసిసి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈరోజు ఉదయం నుంచే ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం చేరుకొని అక్కడి నుంచి సుమారు 150 కార్లలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే మానుకోట బహిరంగ సభకు పోరిక బలరాం నాయక్ విజయమే ధ్యేయంగా సభకు తరలి వెళ్లారు.

పోరిక బలరాం నాయక్ విజయం కోసం భద్రాచలం నుంచి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు.

టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, పట్టణ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,రత్నం రమాకాంత్, కొండశెట్టి కృష్ణమూర్తి, ఇందుల రమేష్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, మైనార్టీ సెల్ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ మహమ్మద్ జిందా,బంబోతుల రాజీవ్, చింతాడి చిట్టిబాబు, నర్రా రాము, ధనకొండ ప్రసన్న, చింతాడి రామకృష్ణ, రాజశేఖర్, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, ఎండి నవాబ్,నాగేంద్ర, గాడి విజయ్, భాను, బండారు నాగేశ్వరరావు, కొప్పుల శీను, కేతినేని లలిత,తదితర కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో సభకు తరలి వెళ్లారు.

# రాష్ట్రంలో నామినేషన్ల సందడి

- తొలిరోజునుంచే మొదలైన నామినేషన్లు
- కుప్పంలో బాబు తరపున భువనేశ్వరి నామినేషన్



అమరావతి,ఏప్రిల్19అక్షరం న్యూస్ :

రాష్ట్రంలో నామినేషన్ల సందడి కొనసాగుతోంది. తొలిరోజే పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం చంద్రబాబు తరపున ఆయన భార్య కుప్పంలో నామినేషన్ వేశారు. రాష్ట్రంలోని ని 25 పార్లమెంటు స్థానాలకు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు గురువారం ఉదయం 11 గంటలకు నోటిఫికేషన్ విడుదల కాగానే రాష్ట్రంలో నామినేషన్ల పక్రియ మొదలైంది. ఈ నెల 25 వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 26న నామినేషన్ల స్క్రూటినీ వుంటుందని, అనంతరం పోటీలో వున్నవారితో తుది జాబితా విడుదల చేస్తామని ష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. మే 13న పోలింగు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వుంటుందన్నారు. రాష్ట్రంలోని సీనియర్ అధికారులైన సిఎస్, డిజిపిలతోపాటు ఇతరులపై రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించామని మీనా తెలిపారు. అక్కడ్నుంచి ఆదేశాలు రావాల్సి వుందన్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనలో నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ అంశంపై రోజువారీ నివేదికను తెప్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపైనా పోలీసు ప్రత్యేక పరిశీలకులు త్వరలోనే ఇసికి నివేదిక ఇస్తారని, ఆ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. అలాగే విఐపిలు ప్రచార కార్యక్రమాలకు వెళ్లిన ప్పుడు భద్రతా చర్యలకు ఎలాంటి అవాంతరాలు కలగ కుండా పర్యవేక్షిం చేందుకు ప్రత్యేక భద్రతా దళాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏజెన్సీ నియోజకవర్గాలైన అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగు జరగనుందని సిఇఒ ఎంకె మీనా తెలిపారు. జూన్ 4న కౌంటింగు వుంటుందని, 6వ తేదీతో రాష్ట్రంలో ఎన్నికల పక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి పార్లమెంటుకు అయితే రూ.95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గానికి అయితే రూ.40 లక్షలకు మించకూడదని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రానికి జనరల్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, ఖర్చు అబ్జర్వర్లుగా ముగ్గురు ప్రత్యేక అబ్జర్వర్లను నియమించిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జనరల్, ఖర్చుల పరిశీలకులతోపాటు ఈ దఫా ప్రత్యేకంగా పోలీస్ అబ్జర్వర్లను కూడా నియమించిందని తెలిపారు. 85 ఏళ్లు దాటిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేలా, పోలింగ్ పక్రియలో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో పనిచేసేవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని న్నారు. కేంద్ర పోలీస్ బలగాలు కాకుండా మొత్తం 5,26,010 మంది ఉద్యోగులు ఈ ఎన్నికల పక్రియలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈరాష్ట్ర వ్యాప్తంగా 30,111 పోలింగ్ స్టేషన్‌లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, అందులో 12,459 పోలింగ్ కేంద్రాలను తీవ్ర సమస్యాత్మకమైనవిగా గుర్తించామని సిఇఒ తెలిపారు. ఇప్పటి వరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేవలం లోపల మాత్రమే వెబ్ క్యాస్టింగ్ జరిగేదని, ఈ ఎన్నికల నుంచి క్యూలైన్‌తో పాటు బయట పరిసరాలను వీడియోలు తీసేలా రెండో కెమెరాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 44,163 మంది వలంటీర్లు రాజీనామా చేశారని, 1,017 మందిని విధుల్లోంచి తప్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.180 కోట్ల మేర నగదు, ఇతర వస్తువులను సీజ్ చేశామని వివరించారు.

# దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్



న్యూఢిల్లీ,ఏప్రిల్19అక్షరం న్యూస్ :

దేశంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభం అయ్యింది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఓ గంట ముందుగానే పోలింగ్ ముగియనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి

- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిపై వేటు

అమరావతి,ఏప్రిల్19అక్షరం న్యూస్ :

: సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి వైసిపికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు ఆర్‌టిసి డిపోల్లో ఉద్యోగుల సంఘ నాయకుడు చంద్రయ్యతో కలిసి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి వైసిపిని గెలిపించాలని ప్రచారం చేశారు. వీటిపై ఎన్నికల కమిషన్‌కు టిడిపి ఫిర్యాదు చేసింది. కడప జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారించి సస్పెండ్ చేసింది. వెంకట్రామిరెడ్డి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని టిడిపి ఫిర్యాదు చేసింది. అనేక పత్రికల్లో వచ్చిన ఫొటోలు, వార్తలనూ పరిశీలించినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. సస్పెన్షన్ కాలంలో హెడ్ క్వార్టర్‌ను విడిచి వెళ్లొద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు

- క్షిపణి దాడులు చేసిన ఇజ్రాయిల్

టెహ్రాన్,ఏప్రిల్19అక్షరం న్యూస్ :

ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్‌ఎన్‌ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్‌ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజయవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది! తాజా పరిణామాలు పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## టీమిండియాతో అమెరికాకు ఎంఎస్ ధోని

- టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత మాజీ ఆటగాడు ఎంఎస్ ధోనీకి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించాడు. వాస్తవానికి, ఎంఎస్ ధోని అభిమానుల ందరూ ధోని వీలైనంత ఎక్కువగా ఆడాలని కోరుకుంటారు. అదే సమయంలో ఎంఎస్ ధోని %ు%20 ప్రపంచ కప్ 2024 సమయంలో %ఖూా%లో ఉంటాడని రోహిత్ శర్మ వెల్లడించాడు. జూన్ 1 నుంచి అమెరికా, వెస్టిండీస్‌లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్ ఆడనుంది. టీమిండియా ఎంపిక విషయంలో ఏ ప్లేయర్‌ను ఎంపిక చేస్తారు, ఎవరిని ఎంపిక చేయరు అనే ఊహాగానాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోనీ అద్భుతమైన ప్రదర్శన చేశారని ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రశంసించారు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్‌లో జరిగిన సంభాషణలో గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ.. ఈ ఐపీఎల్‌లో ఇద్దరు యువ వికెట్‌కీపర్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. వారి భవిష్యత్తు చాలా బాగుంటుందని నేను భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ స్పందిస్తూ.. ప్రపంచకప్ సమయంలో ధోనీ అమెరికాలో ఉంటాడని తెలిపాడు.. రోహిత్ మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌పై నాలుగు బంతులు ఆడేందుకు వచ్చిన అతను మ్యాచ్‌లో భారీ ప్రదర్శన చేశాడు. చివరికి, అతని పరుగులే గెలుపు, ఓటమి మధ్య అతిపెద్ద వ్యత్యాసాన్ని సృష్టించాయి.

# కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

**అన్నివర్గాలను మోసం చేసిన ఘనత**

**ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్19(అక్షరం న్యూస్ :

కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

## ముళ్లపూడి డైరెక్షన్‌లో విశ్వక్‌సేన్



హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం: (బ్యూరో)**

విశ్వక్‌సేన్ ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో విశ్వక్ సేన్ 10లో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది. ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11ప్రాజెక్ట్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు.

## హార్రర్ కామెడీ జోనర్‌లో బాక్

హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

పాపులర్ కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయదర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అరణ్మనై 4 హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదల కానుంది. కాగా మేకర్స్ ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ఇప్పటికే ప్రకటించినా..విడుదల వాయిదా పడింది. ఈ మూవీ మే 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ షేర్ చేశారు. నయా లుక్‌లో చిరునవ్వుతో తమన్నా, షాకింగ్ లుక్‌లో రాశీఖన్నా, సుందర్ కనిపిస్తున్నారు. అరణ్మనై ఫ్రాంచైజీలో వస్తోన్న ఈ మూవీలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఇటీవలే సుందర్ సీ, రాశీఖన్నా, తమన్నా, వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి పాత్రలతో డిజైన్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమన్నా శివాని లుక్‌లో.. సంప్రదాయ చీరకట్టులో చేతిలో హారతి పట్టుకొని కనిపిస్తోంది. సుందర్ సి అరణ్మనై 4లో శివశంకర్‌గా కనిపించబోతున్నాడు. బాక్ స్పైన్ ఛిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆద్యంతం సినిమా సాగనున్నట్టు ఇప్పటివరకు లాంఛ్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి. ఈ మూవీలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ గణెళిశ్, కోవై సరళ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హిప్ హాప్ తమిళా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే లాంఛ్ చేసిన అరణ్మనై 4 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో.. తల్లి తన కుమారుడు, కూతురును ఓ ఇంట్లోకి తీసుకెళ్తున్న లుక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## హ్యాపీడేస్..లీడర్ సీక్వెల్స్‌పై దృష్టి

**కథాపరంగా కుదరితే ఆలోచిస్తా: శేఖర్ కమ్ముల**



హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే కథలను తెరకెక్కించడంలో ముందుండే దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన హిట్ సినిమాల్లో 'హ్యాపీడేస్' ఒకటి. 2007 అక్టోబరులో విడుదలైన ఈ చిత్రం ఏప్రిల్ 19న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శేఖర్ మీడియాతో ముచ్చటించారు. 'హ్యాపీడేస్', 'లీడర్' సీక్వెల్స్‌పై స్పందించారు. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న 'కుబేర' కబుర్లు చెప్పారు. ఎన్నిసార్లు చూసినా 'హ్యాపీడేస్' బోర్ కొట్టదు. ఎప్పుడూ తాజాగానే ఉంటుంది. దానికి సీక్వెల్ చేయాలని నాకూ అనిపించింది. కానీ, కథ కుదర్లేదు. 'లీడర్'కు కొనసాగింపు చిత్రం తెరకెక్కించాలనే ఆలోచన ఉంది. ఒకవేళ చేస్తే మళ్లీ రానాతోనే చేస్తా. సమయం పడుతుంది. ఆ సినిమాలో రూ. లక్ష కోట్ల అవినీతి గురించి చర్చిస్తే కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత దిగజారింది. సీక్వెల్‌ను రానాతోనే చేయాలి. కొత్తవారితో ప్రయత్నిస్తే దెబ్బతింటాం అని పేర్కొన్నారు. ధనుష్, నాగార్జునతో తెరకెక్కిస్తున్న 'కుబేర' పెద్ద సినిమా. నేను రాసుకున్న కథ, అందులోని పాత్రలకు వీరు సెట్ అవుతారనే ఎంపిక చేశా. కాపీ కథలను నేను తెరకెక్కించను. ఓ కథాలోచన రావడం, అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. నేను కథ సిద్ధంగా చేసుకోవడంలో నెమ్మదిగా వ్యవహరించినా. మేకింగ్ పరంగా మాత్రం ఫాస్ట్‌గా ఉంటా' అని తెలిపారు.

## హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర



హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు, తమిళ,మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మందిర సినిమా విషయానికి వస్తే..సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తమిళంలో 2022లో రిలీజైన ఓ మై ఘోస్ట్‌కు డబ్ వెర్షన్‌గా మందిర తెలుగులో రిలీజ్ కాబోతున్నట్లు సమాచారం. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియన్స్ నుంచి డిజాస్టర్ టాక్ మూటగట్టుకున్నది. మొదట పోర్న్‌స్టార్‌గా కెరియర్‌ను స్టార్ట్ చేసిన సన్నీలియోన్..నటిగా బాలీవుడ్‌లో జిస్మ్ 2మూవీతో అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకుంది. నటిగా, హాట్ స్టార్ గా ఎంతో మంది ఫ్యాన్స్ ను తన చుట్టూ ముడేసుకున్న సన్నీ లియోన్..ప్రస్తుతం సౌత్ సినిమాల్లో కూడా ఫుల్ బిజీ అయిపోయే రోజులు వస్తున్నాయి.

# పొడవాటి జుట్టు..గడ్డంతో మహేశ్ బాబు

**టీమ్‌తో దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన జక్కన్న**



హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పనులను ముగించుకుని ప్రస్తుతం టీమ్ అంతా హైదరాబాద్ వచ్చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మహేష్ బాబుని చూసిన వారంతా.. 'ఏమున్నాడ్రా బాబు' అని, మరీ ముఖ్యంగా మహేష్ బాబు ఫ్యాన్స్ అయితే పండగ చేసుకుంటున్నారు.అంతేకాదు.. మహేష్ బాబు, రాజమౌళి ఈ వీడియోలో పక్కపక్కనే కనిపించడంతో.. త్వరలోనే సినిమాకు సంబంధించిన గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మహేష్ బాబు లుక్ టెస్ట్ నిమిత్తమే.. టీమ్ దుబాయ్ వెళ్లినట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అయ్యాయి. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రెండు మూడు టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతానికైతే ఈ సినిమా ఓపెనింగ్ ఎప్పుడవుతుందా? అని అంతా వేచి చూస్తున్నారు. అతిత్వరలోనే.. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

## శర్వానంద్ మనమే.. మూవీ టీజర్ విడుదల




హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ నటులలో శర్వానంద్ ఒకడు. ఫీల్ గుడ్ జానర్ సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఎక్కువగా ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమాలతో అలరించే శర్వా.. చివరగా 'ఒకే ఒక జీవితం' అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక శర్వా ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో మనమే అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ విడుదల చేసింది. ఈ టీజర్ గమనిస్తే.. లండన్ బ్యాక్ డ్రాప్‌లో రానున్నట్లు తెలుస్తుంది. అనుకోకుండా హీరో, హీరోయిన్ లైఫ్ లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనే స్టోరీతో ఈ టీజర్ సాగింది. ఇక టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్ స్టోరీ ను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే, టీజర్ లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా ఇందులో చూడొచ్చు.క్లీన్ అండ్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ టీజర్ చివరలో హీరోయిన్ కృతి శెట్టి పిల్లాడు ఏడుస్తుండు అంటూ హీరో మీద అరుస్తుంటే..ఇద్దరిలో ఒకరే ఏడవండి అంటూ శర్వా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది.

# ధోని బ్యాటింగ్‌కు వస్తే టీవీలు పగిలిపోతాయ్

హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని గురించి సౌతాఫ్రికా స్టార్ బౌలర్ డేయిల్ స్టెయిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 42 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే అంటూ అద్భుతమైన బ్యాటింగ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇక, వింటేజ్ ధోనిని గుర్తుచేస్తూ ఐపీఎల్-2024లోనూ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడుతున్నాడు.. నిజానికి ఎంఎస్ ధోనిని చూసేందుకే చాలా మంది స్టేడియాలకు వెళ్తున్నారు.. ధోని బ్యాటింగ్‌కు వస్తున్నాడంటే టీవీలకు అతుక్కుపోయేవాళ్లు కోట్ల మంది ఉన్నారు.. అందులో నేనూ కూడా ఒకడినే అని డేయిల్ స్టెయిన్ చెప్పారు. ఐపీఎల్‌తో ఇక్కడ మాత్రమే కాదు.. సౌతాఫ్రికాలో నాలాంటి ఎంతో మందికి ఎనలేని సంతోషాన్ని ఇస్తున్నాడు అని డేయిల్ స్టెయిన్ పేర్కొన్నారు. నిజంగా చెప్పాలంటే నేను ఎక్కువగా టీవీ చూడను.. ఐపీఎల్ సమయంలో మాత్రం సీటుకు అతుక్కుపోతాన న్నారు. కానీ నా గర్ల్‌ఫ్రెండ్ టీవీ పగిలిపోతుందని అంటుంది.. ఎందుకంటూ ఎప్పుడూ అది.. ఐపీఎల్‌కు స్టక్ అయిపోయి ఉంటుంది లెండి అని అతడు చెప్పుకొచ్చాడు. నేను ఎంఎస్ ధోని షాట్లు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నాను.. ఓ అభిమానిగా ఆ కోణంలోనే ధోని ఆటను ఎంజాయ్ చేస్తున్నా.. అతడు కొట్టే ప్రతీ షాట్‌ను ఆస్వాదిస్తాను.. నిజం చెప్తున్నా తన ఇన్నింగ్స్ చూసినప్పుడల్లా నాకు ఎంతో ఆనందం వేస్తుందని స్టెయిన్ తెలిపారు. అయితే, ధోనిని మిడిలార్డర్‌లో బ్యాటింగ్ కు తీసుకు వస్తే ఇంకా బాగుంటుంది కదాని డేయిల్ స్టెయిన్ కోరారు. ఇక, ఇవాళ లక్నో సూపర్ జెయింట్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడబోతుంది.. స్టెయిన్ వ్యాఖ్యలకు ఫిదా అవుతున్న మహేంద్ర సింగ్ ధోని అభిమానులు.. మా మనసులోని మాట నువ్వు చెప్పావు అని కామెంట్స్ చేస్తున్నారు. తలా ఫినిషర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో వస్తే మరిన్ని మెరుపులు చూడొచ్చని పేర్కొంటున్నారు. అయితే, అదే సమయంలో ధోని మోకాలి నొప్పిని గుర్తు చేసుకుంటూ.. తలా అలా క్రీజులోకి వచ్చి ఒక్క షాట్ ఆడినా సంతోషమేనంటున్నారు. సీఎస్‌కే ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది.

## హార్ధిక్ పాండ్యాను పట్టించుకోని ఆకాశ్ మధ్వాల్

హైదరాబాద్,ఏప్రిల్19 **అక్షరం:(బ్యూరో)**

ఐపీఎల్-2024లో పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ ఆఖరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపింది. చివరి ఓవర్ వరకు ఇరు జట్ల మధ్య విజయం ఊగిసలాడిన ఆఖరికి ముంబై వైపు మొగ్గు చూపించింది. ఫలితంగా హార్ధిక్ సేన ఈ సీజన్‌లో ఎట్టకేలకు మూడో విజయాన్ని నమోదు చేసింది. అయితే, గురువారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. కాగా, చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ(78) సాధించగా.. రోహిత్ శర్మ (36), తిలక్ వర్మ(18 బతుల్లో 34-నాటౌట్) రాణించడంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఇక, లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 14/4 స్కోరుతో తేలికగా మ్యాచ్‌ను ముంబైకి ఇచ్చేస్తుంది అనుకునే సమయంలో పంజాబ్ హీరోలు శశాంక్ సింగ్(25 బంతుల్లో 41), అశుతోశ్ శర్మ(61) రెచ్చిపోవడంతో.. ముంబై జట్టుకి చెమటలు పట్టించారు. ఓ దశలో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పేశారు అనే అనుమానం వచ్చింది. టెయిలెండర్ హర్‌ప్రీత్ బ్రార్(21) పోరాడిన ఫలితం లేకపోయింది. చివర్లో హర్షల్ పటేల్(1 నాటౌట్)తో పాటు కగిసో రబడ క్రీజులో ఉండగా ఆఖరి ఓవర్‌లో పంజాబ్ విజయ 12 పరుగులు కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేసర్ ఆకాశ్ మధ్వాల్ తో బౌలింగ్ వేయించాడు. చావో రేవో తేల్చుకోవాల్సిన స్థితిలో.. తీవ్ర ఒత్తిడి నడుమ ఆకాశ్ మధ్వాల్ ఫీల్డ్ సెట్ చేసే సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకున్నాడు. కానీ, అదే సమయంలో హార్దిక్ పాండ్యా ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నా ఆకాశ్ పెద్దగా పట్టించుకోలేదు.. రోహిత్‌తో చాలా సేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.



## పీకే రామయ్య క్యాంపులో బోర్ వెల్ మోటర్ ఏర్పాటు



**జ్యోతి నగర్ ఏప్రిల్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి సమీపంలోని పాత పీకే రామయ్య క్యాంపులో ఎన్టిపిసి ఏర్పాటు చేసిన బోర్వెల్ మోటార్ కాలిపోగా ఎన్టిపిసి సి ఎస్ ఆర్ అధికారులు మరో కొత్త మోటర్ అందజేశారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రెండోవ డివిజన్ పీకే రామయ్యా కాలనిలో సి ఎస్ ఆర్ వారి సహకారంతో నీళ్ల మోటార్ ను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ ఎన్ టి పి స ఎజిఎం కి డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఈ మోటార్ పిటింగ్ కోసం సహకారం అందించిన ఇందిరమ్మ కాలని కి చెందిన చిప్ప మల్లేష్ అని మడిపల్లి మల్లేష్ తెలిపారు.

## బుస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం గా అవార్డుల బహుకరణ



**జ్యోతి నగర్ ఏప్రిల్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అనేది సేవే లక్ష్యం తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పలువురికి అవార్డులు అందజేయడం సంతోషంగా ఉందని బూస శ్రావణి ప్రదీప్ దంపతులు అన్నారు.. శుక్రవారం బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటి వార్షికోత్సవంలోనే ఇంత ఘనంగా గొప్ప సేవలు చేయడం హర్షించదగ్గ విషయమని సమాజంలోని కవులను కళాకారులను రచయితలను సామాజికవేత్తలను. విద్యావేత్తలను. వైద్య రత్నాలను. కార్మిక నాయకులను. కర్షకులను. పత్రిక విలేకరులను అన్ని వర్గాల వారిని గుర్తించి అవార్డులు ఇచ్చి సన్మానించడం చాలా అద్భుతమని అవార్డు గ్రహీతలు కొనియాడారు.. బూస లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ శ్రావణి-ప్రదీప్ దంపతులు మాట్లాడుతూ తమ సంపాదనలో నుంచి 10 శాతాన్ని పేద విద్యార్థులకు. మరియు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కళాకారులకు. ఆపదలో ఉన్న వారికి ఉపయోగిస్తామని సేవా కార్యక్రమాలు చేసే వారిని కూడా తమ ద్వారా అభినందిస్తు అవార్డులు ఇచ్చి సత్కరిస్తున్నామని అన్నారు. శుక్రవారం 100 మంది అవార్డు గ్రహీతలకు బుస లక్ష్మయ్య ట్రస్ట్ కు గర్వకారణం అన్నారు. సమాజంలోని పేదవారికి అండగా నిలవాలని సదుద్దేశంతో వీలైనంత సహాయం అందిస్తామని తెలిపారు... తన తండ్రి బూస లక్ష్మయ్య నామము పదికాలాలపాటు చిరస్థాయిగా ఉండాలని వారి పేరు మీద ట్రస్ట్ నెలకొల్పడం జరిగిందన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాకారులకు ప్రోత్సహించే ఉద్దేశంతో వారందరికీ 50 వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది. రసజ్ఞ నవోదయ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని రసజ్ఞలిను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకొని ఈ సంవత్సరమయ్యే ఖర్చు బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సహాయం చేస్తుందని 5000 రూపాయల చెక్కును ఈరోజు అందజేయడం జరిగింది.. మంథని నియోజకవర్గానికి చెందిన విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్పర్సన్ బుస శ్రావణి. భూస ప్రదీప్. హరిహర పుత్ర పోరండ్ల ప్రవీణ్ కుమార్. సామాజికవేత్త దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య. గుమ్మడి రాజ్ కుమార్. కోటేష్ గౌడ్ .మహేందర్ . భీష్మాచారి తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి ఎక్కడ...?

- నాయకులు కొమ్మరాజు వెంకట్...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో పలు శాఖలతో పాటు విద్యాశాఖను కూడా సీఎం రేవంత్ రెడ్డి వద్ద ఉంచుకోవడం వల రాష్ట్ర వ్యాప్తంగా విద్య వ్యవస్థ పై సమీక్షలు లేకుండా రాష్ట్రంలో ఎన్నో రెసిడెన్షియల్ కాలేజీలలో స్కూళ్లలో కలుషిత ఆహారంతో, ఆత్మహత్యలతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు గాని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం. అదిరికారులపై పేరుకే వాస్తు చర్యలు తీసుకోవడం ప్రజా పాలనకి నిదర్శనమా అని విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి రాబోయే విద్యా సంవత్సరం నుంచి అయిన వ్యవస్థ పై సమీక్ష నిర్వహించి ఎటువంటి చిన్న పొరపాట్లు కూడా జరగకుండా గత ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిన కేజీ టు పీజీ ఉచిత నాణ్యమైన విద్య అందించే విధంగా కార్పొరేట్ వ్యవస్థకు అడ్డుకట్టలు వేస్తూ పేద విద్యార్థులకు న్యాయం చేయాలనినేరేడుచర్ల పత్రిక ప్రకటన విడుదల చేసిన సూర్యాపేట జిల్లా ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్ కోరారు వెంట పట్టణ నాయకులు రెడ్డిపల్లి వినయ్ దాచేపల్లి నరేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## నా జీవితం పెద్దపల్లి ప్రజలకే అంకితం

- పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ నామినేషన్





**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** తన తాత గడ్డం వెంకటస్వామి తండ్రి వివేకానంద రాజకీయాల్లో ప్రజల కోసం పనిచేశారని వారిని పూర్తిగా తీసుకొని తన జీవితాన్ని పెద్దపల్లి ప్రజలకే అంకితం చేస్తున్నట్టు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తన నామినేషన్ పత్రాలు జిల్లా ఎన్నికల అధికారి ముజమిల్ ఖాన్ కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. తను రాజకీయాల్లోకి రావడానికి ముఖ్య కారణం తన తాత కాకాని గుర్తు చేసుకుంటూ అలాగే తెలంగాణలో అతి ప్రముఖమైన ప్రాంతమైనటువంటి పెద్ద పెల్లి లో జరగాల్సిన అభివృద్ధి పనులను గురించి గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలను వృధా చేసి కేంద్రం నుండి నయా పైసా కూడా తీసుకురాకుండా ఇక్కడి ప్రజలను పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకోకుండా చేసిందని, అలాగే తాను పెద్ద పెల్లి ఎంపీగా గెలవగానే కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రాగానే రాహుల్ గాంధీతో వాళ్ళ కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యంతో అనేక పనులు చేయడానికి తనవంతు కృషి చేస్తానని అలాగే తను ఆల్రెడీ ఒక సక్సెస్ఫుల్ బిజినెస్మాన్ గా ఉన్నాడు కాబట్టి ఇంకా కొత్త సంస్థలు రావడానికి తీసుకురావడానికి ఆ తనవంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని , తన జీవితాన్నే పెద్దపల్లి ప్రజల కోసం పెద్దపల్లి అభివృద్ధి కోసం అంకితం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం కూడా చేశారు. ఆయనతోపాటు ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కన్నుల పండుగగా 11వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు...!

- శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం.
- ఎపూల పందిళ్లు, పచ్చని తోరణాలతో కళకళలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయం.
- వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు.
- వెంకటేశ్వర స్వామి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించిన వేద పండితులు.
- భక్తులతో కిటకిటలాడిన అగ్రహారం వేంకటేశ్వర ఆలయం





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 19 (అక్షరం న్యూస్):** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రోజున 11వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా వేద పండితులచే శ్రీ శ్రీ పరమహంస శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనలతో సీతారామాచార్యులు. వేద ప్రకాశ శాస్త్రి. అరవింద చార్యులు. శ్రీకాంత్ చార్యుల తో ఉదయం 4 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. తదనంతరం స్వామివారి ఆలయంలో ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా నిరు పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం కూడా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ పాలకవర్గం :- గౌరవ అధ్యక్షులు కంటాల వేణు, (వేములవాడ) ముఖ్య సలహాదారులు మరియు గౌరవాధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, (సిరిసిల్ల) వ్యవస్థాప అధ్యక్షులు నార్ల రాజేశం, (వేములవాడ) ప్రధాన కార్యదర్శి గట్టు శ్రీనివాస్, (సిరిసిల్ల) కార్యదర్శులు గంప కిషన్, (కొదురుపాక) జిల్లా కృష్ణమూర్తి, (రుద్రవరం) కోశాధికారి గౌరీ శెట్టి ఆనందం (సిరిసిల్ల) స్వామివారి సేవా కార్యకర్తలు :- తాటిపల్లి నరసింహస్వామి, (వేములవాడ) రఘుపతి, భూపతి, ఆంజనేయులు, రాజేశం, మరియు రమేష్, వేములవాడ,వారలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని భగవంతుని సేవా కృపకు పాత్రులై భగవంతుని ఆశీస్సులు పొందినారు..





# అందుబాటులో ఉంటా... అభివృద్ధి చేస్తా..





- పెద్దపల్లి ఎంపీగా అవకాశం కల్పించండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** తాను ఈ ప్రాంత వాసిని అని ఇక్కడి ప్రజలతో దశాబ్దాల అనుబంధం ఉందని తనను ఎంపిక గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభ్యర్థించారు. పెద్దపల్లి నియోజకవర్గం లో పార్లమెంట్ స్థానానికి భారత రాష్ట్ర సమితి తరఫున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం నామినేషన్ దాఖలాలు చేశారు. కొప్పుల ఈశ్వర్ నామినేషన్ సందర్భంగా పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తాలో భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో వలస నాయకులు పోటీ చేసి గెలుపొందడంతోపటు సొంత ప్రయోజనాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలుపొందిన నాయకులు ఆ తర్వాత ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధి కార్యక్రమాలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. స్థానికుడైన తనకు ఈ పార్లమెంటుతో ఎంతో అనుబంధం ఉందని తనని గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి మంచి చెడ్డలు చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

కుటుంబ పాలనను విమర్శించిన కాంగ్రెస్ నాయకులు అదే బాటను అనుసరిస్తున్నారని గడ్డం వెంకటస్వామి కుటుంబానికి చెందిన ముగ్గురికి ఆ పార్టీ అవకాశం కల్పించడం ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ , పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్ , మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు, సుమన్, చిన్నయ్య, దివాకర్ రావు, పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష , మాజీ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, గంట రాములు కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు.

పెద్దపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు మాట్లాడుతూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకి, ప్రజలకి. భద్రత లేకుంట పోయింది అని ఇచ్చిన హామీలన్నీ దొంగ హామీలు అని అన్నారు. మహిళలకి ప్రజలకి భద్రత కావాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు ముందుకు వేయాలని ప్రతి ఇంటికి గడుప పడుపాకి వెళ్లి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మన కొప్పుల ఈశ్వర్ గారిని గెలిపించికుందమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి శాంతి కళ్యాణానికి శ్రీరామనామ లిఖిత అక్షింతలు...



**సూర్యాపేట/నేరేడుచర్ల /ఏప్రియల్ 19 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయ ప్రతిష్ట మహోత్సవాల లో భాగంగా ఈనెల 21న నిర్వహించే శాంతి కల్యాణ మహోత్సవానికి శ్రీరామ నామ లిఖిత అక్షింతలను శుక్రవారం స్థానిక ప్రముఖ వ్యాపారి పాల్వాయి రమేష్ దంపతులు ఆలయ కమిటీకి అందజేశారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన శ్రీరామ భక్తురాలు చలువాది మల్లి విష్ణు వందన భగవంతునిపై మక్కువతో సూక్ష్మ కళతో బియ్యపు గింజలపై శ్రీరామ, శ్రీరామ నామాలను లిఖించి పాల్వాయి రమేష్ దంపతుల ద్వారా అందజేశారు. విష్ణు వందన 2016 నుండి 7 లక్షల పైచిలుకు బియ్యపు గింజలపై శ్రీరామ నామాలు లిఖించి భద్రాద్రి రామయ్య కళ్యాణోత్సవం తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలలోని అనేక దేవాలయాలలో శ్రీరామ కళ్యాణ వేడుకలకు బియ్యపు గింజలను అందజేశారు. తాజాగా నేరేడుచర్లలో జరుగుతున్న శ్రీ కోదండ రామాలయ దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలలో జరిగే శాంతి కల్యాణానికి కూడా తనవంతుగా భక్తిశ్రద్ధలు చాటేందుకు శ్రీరామ నామ లిఖిత బియ్యపు గింజలను అందజేశారు.

## ఆపద వస్తే చాలు అండగా నేనున్న అల్లం వినోద్ రెడ్డి

- నిరుపేద ఆడబిడ్డ వివాహానికి బియ్యం పంపిణి



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 19 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి నియోజకవర్గం లో ఆపద వచ్చిందంటే చాలు అన్నగా నేనున్నా అని విజయరమణరావు యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి ఆదుకోవడంలో ముందుంటున్నాడు పెద్దపల్లి పట్టణానికి చెందిన బాబు మియా కూతురు సుమీరా ఆడబిడ్డ వివాహానికి విజయరమణరావు యువసేన ఆధ్వర్యంలో క్వింటల్ బియ్యం పంపిణి చేసారు ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు పై అభిమానం తో సేవ కార్యక్రమాలు చేపడుతున్నాట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అహ్మద్ రాజా సందని చందు మెహరాజ్ ఫహీం అఫ్రోజ్ సలీం లతో పాటు పలువురు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇరుగురాల క్రిష్ణయ్య



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి జిల్లా పెంచికలపేట గ్రామానికి చెందిన ఇరుగురాల క్రిష్టయ్యను, నియమిస్తూ జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులు, నియామక పత్రం అందజేశారు, కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో, జాతీయ కమిటీ అధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ సూచన మేరకు, ఇరుగురాల కృష్ణయ్యను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు నియామక పత్రం అందజేశారు, ఇరుగురాల గత 20 సంవత్సరాలుగా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో, క్రియాశీలక పదవులను అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘాలలో వివిధ హోదాలలో పనిచేశారు, ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ గా కొనసాగుతున్నారు,,తన నియామకానికి సహకరించిన, జాతీయ రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కలవల రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జేరిపోతుల మహేందర్, జిల్లా ఇన్చార్జి, వంతల సంపత్,తో పాటు పలువురు పాల్గొన్నారు

## కూలర్లు వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ ఏప్రిల్ 19:** దేవ భక్తుని సాంబశివరావు రెండవ వర్ధంతి సందర్భంగా జవ్వాది మురళీకృష్ణ ఆధ్వర్యంలో వారి కుమారుడు ఆర్ కె సిడ్స్ యజమాని రామకృష్ణ కుమార్తె రాధిక వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం విద్యార్థులకు తండ్రి సాంబశివరావు జ్ఞాపకార్థం రెండు కూలర్లు లను మరియు విద్యార్థులకు అరటి పండ్లు స్వీట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నాన్నగారి జ్ఞాపకార్థం కూలర్లు ను అందజేయడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలోని ఆదివాసి విద్యార్థులను తీసుకొచ్చి వారికి చక్కటి విద్యాబుద్ధులు నేర్పుతున్నారు వంటి వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం సేవలు అభినందనీయం అని ఆమె అన్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనవాసి ప్రాంతీయ సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ సహ కార్యదర్శి గోగికార్ రామ లక్ష్మణ్ నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న వనవాసి సభ్యులు(హెచ్ ఎం టీవీ సీనియర్ రిపోర్టర్) జవ్వాది మొరళికృష్ణ సుతార్ ఋషి కుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి





**జ్యోతి నగర్ ఏప్రిల్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రానున్న లోక్ సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాల , ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం , వర్గం , కులం , జాతి , భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోను కాకుండా నిర్భీతిగా , నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను , బంధుమిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగులు , కార్మికులతో ఈ సంధర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలకు పల్లా ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్ తల్లి పల్లా సుశీల పల్లా జాన్ రాములు) జ్ఞాపకార్థం నిరుపేద అనాధ పిల్లలకు కొత్త బట్టలు, కొత్త చెప్పులు, చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్. స్థానిక ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ స్వగృహం (ఎస్పి ఆఫీస్ రోడ్డు) లో ఇటీవలే మరణించిన ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లిన పల్లా సుశీల పెద్దకర్మ సందర్భంగా పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిరుపేద అనాధ బాలబాలికలకు సుమారు 100 మంది వేసవికాలంలో చెప్పులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని పిల్లలకు కొత్త చెప్పులు, కొత్త బట్టలు మరియు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.
ఈ కార్యక్రమంలో పిల్లలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం







**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్) పాలేరు/ఖమ్మం :** మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం లోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో రావుల వీరారెడ్డి కుమార్తె వివాహానికి, రేగులతండా లో ధరావత్ సంతూ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు.
అదేవిధంగా కూసుమంచి మండలం కొత్తతండా లో వడిత్య లచ్చు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో, నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన ఆతుకూరి గోవిందు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు.
అనంతరం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన తూము మోహన్ రావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి..

**- ఉపాధి కూలీగా కాంగ్రెస్ నేత పరికపల్లి**



**ఖమ్మం/వైరా ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులకు పనులవద్ద కనీస సౌకర్యాలైన నీరు, నీడ, ప్రధమ చికిత్స బాక్సు, సకాలంలో అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నరని, మండుటెండల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు పనులవద్ద టెంట్ (షేడ్స్) ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వ్యవహారిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దమునగాల గ్రామంలో చెరువులో పనిచేస్తున్న కూలీలతో పాటు ఆయన కూడా ఉపాధి హామీ కూలీ పని చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... కూలీలు ఎండలో పనిచేసిన కేవలం 30 రూపాయల నుండి 40 రూపాయలు మాత్రమే వస్తున్నాయని కూలీలు అవేధన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇంకుడుగుంతల పనిచేసిన, నర్సరీ లో పనిచేసిన, చేరువు పూడిక తీతలో పనిచేసిన కూలీలకు నేటికి డబ్బులు రాలేదని కూలీలు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూలీలకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్, ఆధార్ యాప్, బ్యాంకు అనుసంధానం కొత్త కొత్త యాప్ లను తీసుకువచ్చి కూలీల గొంతు నొక్కుతుందన్నారు. యన్ యమ్ యమ్ ఎస్ సిస్టాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. పనిచేసిన పదిహేను రోజులలో కూలీ వేతనాలు అందించాలన్నారు. వడదెబ్బ తగలకుండా కూలీలకు పనులవద్ద షేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కూలీలకు ఓఆర్ యస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. సంవత్సరంలో రెండు వందల రోజుల పనిదినాలను కల్పించి, రోజుకు ఆరు వందల రూపాయలను అందించాలన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై దాడి కుట్ర ఘటన..

**- దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ నేతల డిమాండ్**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేని దద్దమ్మలే భౌతిక దాడులకు పాల్పడతారని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు.విలువైన సిద్ధాంతాలకు నిలువెత్తు నిదర్శనం, అపర భగీరథుడు, సమగ్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై దాడికి కుట్ర జరిగిందన్న సమాచారం కాంగ్రెస్ వర్గాలలో కలకలం రేపింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, నలుగురు ముఖ్య మంత్రుల దగ్గర నమ్మకంగా పనిచేసి తెలుగు ప్రజల ఆరాధ్య రాజకీయ నేతగా వెలుగొందుతున్న తుమ్మలపై దాడికి కుట్ర చేసిన శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు గట్టిగా డిమాండ్ చేశారు. ఇలాంటి ఉగ్ర వాద శక్తులపై తీవ్రమైన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు పునరావృత్తం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన ప్రణీత్ రావు అండ్ కో ఏర్పాటు చేసిన వార్ రూమ్ తో సంప్రదింపులు జరిపిన ఓ మాజీ అధికారి, వైద్యుడు ఒకరు నేలకొండపల్లి మండలంలోని తన మామిడి తోటలో దాడి కుట్రకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్త కలకలం సృష్టించిందని పేర్కొన్నారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో దాడి ప్రయత్నాన్ని విరమించుకున్నారని తెలిపారు. తక్షణం ఘటనపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించాలని నిందితులు ఎంతటి వారైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ కార్పొరేటర్లు దొడ్డ నగేష్ కొప్పూరి సరిత ఉపేందర్ గజ్జల లక్ష్మి వెంకన్న ఓబీసీ సేల అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ ఎస్టీ సేల అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్ రుణావత్ రమాదేవి బెదదమ్ సత్యనారాయణ కల్లూరు సోమనాథ రమేష్ గౌడ్ నల్లమల ఆనందు తల్లాడ రమేష్ బూర్ల లక్ష్మినారాయణ కల్వకుంట గోపాల్ పెనుగొండ శీను మాడిశెట్టి మదనమోహన్ గెల్లా కిష్ట వేణు పందు గూడపు నాగరాజు యేసు బోయిన శ్రీశైలం సముద్రాల శీను కలం భద్రయ్య ధనాల పేరయ్య అరవపల్లి శివ బొమ్మ ఉదయ్ లక్కీ ఉపేందర్ సాధు శంకర్ తూములూరి లక్ష్మి నరసింహారావు నల్లపు శ్రీనివాస్ జాన్ రెడ్డి బాలి శ్రీనివాస్ నాలం సతీష్ జాకీర్ జానీ బోజడ్ల సత్యనారాయణ రవి ఎస్కే రజ్జి దానాల రమణ తుపాకుల మధు దయ్యాల నాగేశ్వరావు వారు డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కోదండ రామాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు





**-సాంప్రదాయబద్ధంగా దేవతామూర్తుల జలాధివాసం...**
**-గణపతి పూజ, అగ్నిమంధనం, యాగశాల ప్రవేశం...**

**సూర్యాపేట/ నేరేడుచర్ల/ ఏప్రిల్ 19(అక్షరం న్యూస్):** నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం లో మూడు రోజులపాటు జరిగే ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా తొలి రోజు శుక్రవారం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ, పట్టణ పురోహితులు నెమ్మాని వెంకటరమణమూర్తి ల బృందం ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యాహవాచనం, ఋత్వికా వరణం , దీక్షాధారణ, పంచగవ్య ప్రాసన, గోపూజ నవగ్రహ ఆవాహన , యాగశాల ప్రవేశం, బ్రహ్మ కలశ స్థాపన, నీరాజన మంత్రపుష్పములు తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పనిముట్ల ద్వారా అగ్నిమంధనం చేసి యాగశాల ప్రవేశం చేశారు. తీర్థ ప్రసాదాల పంపిణీ అనంతరం సాయంత్రం సమయంలో మేళ తాళాల నడుమ సాంప్రదాయ బద్ధంగా దేవతా మూర్తుల విగ్రహాలకు జలాధివాసం క్రతువు పూర్తి చేశారు.పలువురు దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. హాజరైన భక్తులందరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రతిష్టాపన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు భక్తులు, పట్టణ ప్రజలు వీక్షించేలా సిటీ కేబుల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంత వాతావరణంలో తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## కన్నాయపల్లి అంగన్ వాడిలో స్కూల్ డే కార్యక్రమం

**- ఆటపాటలతో అంగన్ వడిలో బోధన**




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 19:** రఘునాథపల్లి మండలంలో ని కన్నాయపల్లి గ్రామంలో అంగన్వాడి స్కూల్ డే కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడం జరుగుతుందని అన్నారు. దీని ద్వారా పిల్లలలో శారీరక, సామాజిక వ్యక్తిగత, మేధో వికాసం భాష అభివృద్ధి జరుగుతాయని తెలిపారు. చిన్నారులతో అంగన్వాడి కార్యక్రమాల ప్రదర్శన చేయించడం జరిగింది. తదనంతరం పిల్లల అభివృద్ధి పరిశీలన కార్డ్స్ ను తల్లులకి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ టీచర్ ఉమాగౌరీ, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై హత్యాయత్నం కుట్రపై సమగ్ర విచారణ జరిపించాలి

**- దోషులను కఠినంగా శిక్షించాలి: కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద హత్యాయత్నం కుట్రపై సమగ్ర విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని ఖమ్మం అసిస్టెంట్ కమీషనర్ ను కలిసి ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ మిక్కిలినేని నరేందర్, పత్తి శ్రీనివాస్, చంద్ర రాంబాబు,నల్లమల ఆనంద్, నల్లమల వేణు చౌదరి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మెనూర్‌లో ఇంటింటికి బీజేపీ పార్టీ ప్రచారం నిర్వహణ



**మద్నూర్ /ఏప్రిల్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో బీజేపీ పార్టీ యువ నాయకుడు గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షుడు తమ్మల్ వార్ రాజు బీజేపీ పార్టీ ప్రచారం ఇంటింటికి వెళ్లి నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున జన్ సంపార్క్ అభియాన్ యోజన కార్యక్రమం భాగంగా రాజు ఆధ్వర్యంలో యువ ఓటర్లు ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమ పథకాలలో ఇచ్చినటువంటి నిధుల వాటా తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కొరకు చేసినటువంటి సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు క్లుప్తంగా వివరణ ఇచ్చి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కొరకు కమలం పువ్వు కు ఓటు వేసి గెలుపులో భాగస్వామ్యం కావాలని ప్రచార భాగంగ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ జన్ సంపార్క్ అభియాన్ యోజన కార్యక్రమం లో తమ్మాల్వార్ రాజు, జ్ఞానేశ్వర్ పంచాల్, ప్రశాంత్, సురేష్, సాయిలు, శ్రీకాంత్, మంజునాథ్, విక్రమ్ గౌడ్, మాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో ఎద్దు మృతి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు మాటేటి పర్వతాలు కు చెందిన ఎద్దు శుక్రవారం ఉదయం పొలం వద్ద పాము కాటు కు గురైంది.పాముకాటు కు గురైన విషయాన్ని స్థానిక పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ కి తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన తన సిబ్బందితో కలసి వైద్యం అందించారు.విషం శృతిమించడంతో ఎద్దు మృతి చెందింది.సుమారు అరవై వేల విలువ గల ఎద్దు మృతి చెందడం పట్ల రైతు మాటేటి పర్వతాలు ఆవేదన చెంది కన్నీరు పెట్టుకున్నారు.సన్నకారు రైతు అయిన మాటేటి పర్వతాలు ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకులు ,ప్రజలు తెలిపారు.

## 2వ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -19 అక్షరం న్యూస్‌బీ 02:** పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి రెండవ రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వంశీ కృష్ణ తలా రెండు సెట్ లు, భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున కొంకటి లింగమూర్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొదటి, రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ మంచినీటి పైప్ చోరీ...

**- దొంగిలించిన వారు అక్కడే పెట్టండి.. కాలనీవాసుల అభ్యర్థన**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సబ్ స్టేషన్ లైన్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చేస్తు కొత్త పైపు వేయగా నిన్న రాత్రి ఈ యొక్క పైపును ఎవరో ఎత్తుకెళ్లారు. స్థానిక నాయకుడు మడిపల్లి మల్లేష్ కు విషయం తెలిసి కాలనీవాసులకు వాట్సప్ ద్వారా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాంట్రాక్టర్ పనులు ఆపుతానని చెప్పాడం జరిగింది నేను వాళ్లను రిక్వెస్ట్ చేసి పైప్ ఇప్పిస్తానని చెప్పడంతో పనులు మొదలు పెట్టారు దయచేసి ఎవరు తీసిన కూడా ఈ రాత్రి అదే గల్లీలో పడేసి వెళ్ళండి లేదంటే ఆ కాంట్రాక్టర్ పోలీస్ కు కంప్లేట్ చేస్తా అన్నారు దయచేసి ఆ పైపు అక్కడ పడేయండి ఎస్సై ప్రతి సీసీ కెమెరా చెక్ చేసి ప్రతి స్క్రాప్ దుకాణం వాళ్లకు చెప్పి అమ్మిన వారిని దొరకపడతారు కాబట్టి ఆ పైప్ ఆక్కడ పడేయండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు లిమేం ఎండలో కష్టపడి పని చేస్తుంటే మీరు ఇలాంటి పనిచేయడం పద్ధతిగా కాదు అని ఆయన హితవు పలికారు. చూద్దాం దొంగలు మళ్లీ అక్కడ పైపు వేస్తారా లేదా అని కాలనీ వాసులు ఎదురుచూస్తున్నారు.




## మోటారు సైకిల్ అపహరించిన వ్యక్తి అరెస్టు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 19:** మోటారు సైకిల్ అపహరించిన పలివేల్పుల గ్రామానికి చెందిన ఇరగదిండ్ల భాస్కర్ అనే వ్యక్తిని మండలంలోని నిడిగొండ పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం అదుపలోకి తీసుకోని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన ఎలిషాల ఉప్పలయ్య ఈ నెల 9వ తేదిన తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మోపు తీసుకరావడానికి మోటారు సైకిల్ పై వెళ్లాడు. పొలం సమీపంలో ఒక చెట్టు కింద మోటారు సైకిల్ ను పార్కు చేసి గడ్డి మోపు తీసుకరావడానికి పొలం వద్దకు వెళ్లాడు, కొద్ది సేపటి తర్వాత గడ్డి మోపుతో వచ్చిన ఉప్పలయ్యకు మోటారు సైకిల్ కనిపించకపోవడంతో పోలీసులకు పిర్యాదు చేశాడు. ఈ మేరకు నిడిగొండ జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, మోటారు సైకిల్ పై వెళ్తూ అనుమానస్పద స్థితిలో కనిపించిన భాస్కర్ ను విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో భాస్కర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## బావిలో దునికి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 19(అక్షరం న్యూస్):** నవ మాసాలు మోసి పెంచి పెద్ద చేసి ఆస్తుపాస్తులు బాగా సంపాదించి ఒకానొక కొడుకు చేతిలో పెట్టి అనారోగ్యంతో బాధపడుతూ చివరికి తన 74వ సంవత్సరం పూర్తయిన వృద్ధురాలు చింతం లక్ష్మి నాగులకుంట కట్ట వెనకాల ఉన్న బావిలో దాదాపు ఉదయం 5 గంటలకు పడి మృతి చెందింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓదెల గ్రామానికి చెందిన చింతం లక్ష్మి వయసు 74 భర్త పేరు చంద్రయ్య వయసు 80 తన భర్త చంద్రయ్య మరియు లక్ష్మి ఆరోగ్యపరంగా బాగా లేకపోవడంతో నిత్యం ఇంట్లో ఏదో రకమైన ఇబ్బందులను భరించలేక ఆత్మహత్య చేసుకుందా లేక ఇంకేమన్నా జరిగిందా! శుక్రవారం ఐదు గంటలకు లేచి ఆఫ్ కిలోమీటర్ దూరంలో ఉన్న నాగులకుంట వెనకాల ఉన్న బావి కాడికి నడుచుకుంటూ వెళ్లి బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది ఏమి జరగకపోతే మృతురాలు వెనకాలనే ఆమెను గమనించుకుంటూ ఎందుకు వెళ్లినట్టు ఆమె వెళుతున్నది సంగతి వారికి ఎలా తెలుసు ? గ్రామస్తులు ఆమె అందులో పడగానే 20 25 నిమిషాల తేటతోనే ఆమె కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుంట పోయింది అని గ్రామస్తులు తెలిపారు! వెంటనే పొత్కపల్లి ఎస్ఐకి సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టంకి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ లక్ష్మీ రాజం గౌడ్ తెలిపారు. భార్య చనిపోయిన విషయం తెలుసుకున్న భర్త చంద్రయ్య విలపిస్తున్న తీరు అందర్నీ కలిసివేసింది కడదాకా నాతోటి ఉంటా అని ప్రమాణం చేసి నన్ను ఒంటరి వాడిని చేసి పరలోకానికి వెళ్లిపోయిందని కన్నీరు మున్నీరు పెట్టుకున్న తీరు ప్రజలను కలిసివేసింది అదేవిధంగా. ఈ కుటుంబానికి గతంలో బంగారం ఎంతో కొంత దొరికిందని వాళ్ళ కుటుంబానికి బంగారి లక్ష్మీ చంద్రయ్య అని పేరు ఉందని ఇప్పటికి ఊర్లో బంగారు ఒళ్ళు అని పిలుస్తారు. మృతురాలకు ఒక కొడుకు రమేష్ వివాహం జరిగింది అతనికి ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు సరిత చిన్న కూతురు రజిత వీరికి పెళ్లిలై మంచి కుటుంబములకు ఇచ్చి పెళ్లి చేసి పంపించారు అదేవిధంగా కొడుకును అల్లారు ముద్దుగా పెంచుకొని ఆస్తిపాస్తులు ఇచ్చి భార్యాభర్తలు ఇప్పుడు ఫిజికల్గా భార్యాభర్తలు ఇద్దరు ఆరోగ్యంగా లేకపోవడం తీవ్ర అనారోగ్య పాలై ఇంట్లో ఒక సమస్యగా మారింది అది భరించలేకనే శుక్రవారం బావిలో దునికి ఆత్మహత్య చేసుకుందని పలువురు గ్రామస్తులు తెలిపారు.



## రెండో రోజు ఖమ్మంలో ఒక్క నామినేషన్ దాఖలు..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో రెండో రోజు ఒక నామినేషన్ స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ తరఫున తాండ్ర వినోద్ రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు తల్లాడలో విద్యుత్‌కు అంతరాయం ..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** తల్లాడ విద్యుత్ సబ్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 07 గంటల నుండి 11గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తల్లాడ విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. సబ్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగునని వెల్లడించారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## ఘనంగా ముగిసిన
# శ్రీ సీతారామచంద్ర కల్యాణ బ్రహ్మోత్సవాలు





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** సెంటినరి కాలనీలోనీ శ్రీ కోదండ రామాలయం శ్రీ షిరిడి బాబా ఆలయంలో ఈ నెల 15 నుండి జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం తో ముగిశాయి. శ్రీ రామనవమి నీ పురస్కరించకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు, దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే విశాఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడ్డం సరోజన వివేక్ వెంకటస్వామి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆర్ జి శ్రీ జిఎం న్ . సుధాకర్ రావు, మంథని సిఐ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా ఇచ్చేశారు. కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్ర రావు దంపతులు పట్టు వస్త్రాలు, సెక్రెటరీ ముప్పిడి రవీందర్ దంపతులు తలంబ్రాలను సమర్పించారు.శోభ యాత్ర కార్యక్రమంలో దేవి తరంగణి కోలాట బృందం చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. కార్యక్రమంలోశ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.స్థానాచార్యులు జగన్నాథచార్యులు ఆలయ పూజారులు వేణు మనోహర చర్యలు శ్యాం సుందర చార్యులు ఆలయ కమిటీ చైర్మన్ వనమా రామచంద్రరావు వర్కింగ్ చైర్మన్ గంట వెంకట్ రమణారెడ్డి కార్యదర్శి ముప్పిడి రవీందర్ వైస్ చైర్మన్ కాట%శీ% సత్యం తిప్పర్తి రవీందర్ రెడ్డి కోరుకొప్పుల తులసి రామ్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ వేగోలపు సత్యనారాయణ గౌడ్,ఎం ఆర్ సి రెడ్డి, కోట రవీందర్ రెడ్డి ,యూనియన్ ప్రతినిధులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 19(అక్షరం న్యూస్) :** ఓదెల మండలం,పోత్కపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లికార్జున స్వామి ధర్మకర్త డాక్టర్ దాసరి రాజన్న మాజీ సర్పంచ్. అదేవిధంగా గడ్డం లక్ష్మి - మొండయ్య మాజీ సర్పంచ్ చిక్కుడు రాజయ్య. మాజీ వార్డు సభ్యులు, పిట్టల అంజయ్య. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,శిలువెరీ రాజేందర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ యువత అధ్యక్షులు. అక్కల సుధాకర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు రెడ్డి జంపయ్య, రెడ్డి శంకర్, పల్లెకుమార్, పిట్టల రాములు, పిట్టల సదానందం, పిట్టల రాములు లను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థి గడ్డం వంశీ ని భారీ మెజార్టీ తోటి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని వెంకటస్వామి కుటుంబానికి మన నియోజకవర్గానికి విడదీయలేని బంధం ఉన్నదని వాళ్ళ తాతగాని వాళ్ళ నాన్న ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మర్చిపోలేనిదని ఇప్పుడు యువకుడు ఉత్సాహవంతుడు ప్రజల మన్నలను పొందే యువ నాయకుడు వంశీని గెలిపించుకొని మన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అదే విధంగా మన నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రాము,ఖలీం,, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఇన్సూరెన్స్ ద్వారానే ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత..






**- బాధిత కుటుంబానికి 10 లక్షల చెక్కును అందజేసిన మల్లిబాబు యాదవ్...**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** రఘునాధపాలెం లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత భరోసా లభిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పంగిడి గ్రామానికి చెందిన భుక్యా కబీర్ రెండు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50 రూపాయల పాలసీ తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన అనారోగ్యంతోమృతి చెందడంతో నామిని అయిన భుక్యా శశికి 10 లక్షల రూపాయల చెక్కును మల్లి బాబు యాదవ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్లా సురేష్ శుక్రవారం ఆ గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఆర్థికంగా ఇన్సూరెన్స్ కాపాడుతుందని వెల్లడించారు. తమ తమ భద్రతతో పాటు కుటుంబ భద్రత కోసం ప్రతి కుటుంబం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ పాలసీ కట్టిన వ్యక్తికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే వడ్డీ బోనస్ తో కలిపి ఇన్సూరెన్స్ కంపెనీలు డబ్బులు చెల్లిస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ప్రజలు రైతులు తమ తమ వాహనాలకు, పంటలకు, పశువులకు, ఇతర జంతువులకు ఇన్సూరెన్స్ చేయించుకుంటారని కానీ తమకు తాము మాత్రం ఇన్సూరెన్స్ చేయించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకోవాలని అది భవిష్యత్ తరాలకు బంగారు బాటలో వేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ మేనేజర్ కుంచాల చిరంజీవి , ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మేనేజర్లు రాంబాబు, వెంకటకృష్ణ నాగరాజు కోటేశ్వరరావు డివో శివ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్

**- ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు**
**- కాకా స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తా**
**- పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 19 అక్షరం న్యూస్:** మానవ జీవన పరమార్థం సర్వ మానవ సోదర్భావం సౌభ్రాతృత్వం,రంజాన్ నెలలో ఉపవాసాలు తదితర విషయాల పై జమాత్-ఇ- ఇస్లామీ హింద్ జిల్లా అద్యక్షుడు ముజామిల్ ఇర్ఫాన్ అద్యక్షతన పట్టణ అద్యక్షుడు ఎం.ఎ.హెచ్ జావీద్ ఆద్వర్యంలో స్థానిక ఎంబీ గార్డెన్ అవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ జమాత్-ఇ-ఇస్లామీ హింద్ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ హాజరయ్యారు ముందుగా రంజాన్ మాసంలో ఖురాన్ విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన ముస్లీం విద్యార్థినీలకు గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు అనంతరం జమాత్-ఇ- ఇస్లామీ హింద్ విద్యాశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశము కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని అందరు కరుణ దయాగుణం క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంథము భోదిస్తున్నదని తెలియపరిచారు ఈపవిత్ర రంజాన్ మాసంలో రోజూ ఉపవాసం ఉండటం వలన ఆరోగ్యంతో పాటు దైవభక్తి,ఇతరులపై సమాన భావం కలుగుతుందని పేర్కొన్నారు పవిత్ర ఖురాన్ గ్రంథము సమస్త మానవాళికి మార్గదర్శకమని వారు తెలిపారుఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం ఉంటుందని విభిన్న మతాలు మరియు సంస్కృతుల గురించి తెలుసుకోవడానికి మరియు వివిధ రంగాల నుండి కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వేంకట స్వామి కాక నాలుగు సార్లు పెద్దపల్లి ఎంపీగా కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు కాకా స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను బోరుబావులను నిర్మించడం తోపాటు అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామన్నారు తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మద్యే ఉంటూ ప్రజా సేవాచేస్తూనే ఉంటామన్నారు అన్నివర్గాల ప్రజలకు సేవలందిచాలనే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచానని ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జమాత్ ఇ-ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎ.హెచ్.జావీద్ సయ్యద్ అయాజ్ ఇక్బాల్ ఉస్సేన్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి తాడూరి శ్రీమన్నారాయణ ఎరుకల రమేష్ డాక్టర్ మల్లేశం ఘన్ శ్యాం శారదా సయ్యద్ మస్రత్ బొంకూరి కైలాసం న్యాయవాది మల్లారెడ్డి రామచంద్ర మిషన్ శిక్షలు రవిందర్ రెడ్డి బాలసాని సతీష్ గౌడ్ ఉనుకొండ శ్రీధర్ పటేల్ తోపాటు పెద్ద సంఖ్యలో ముస్లీంలు ముస్లీం మహిళలు హిందూ సోదరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి




**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** లోకసభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లు వేసిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రా లు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యయ పరిశీలకులు, ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖర్చు నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని తెలిపారు. డబ్బు, మద్యం, ప్రలోభాల రహిత ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకు ఖాతాలపై నిఘా ఉంచాలన్నారు. డిజిటల్ లావాదేవీలు, అనుమానాస్పద లావాదేవీలను తనిఖీలు చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, ఎస్ఎస్టి ల ప్రదేశాలు మార్చుతూ ఉండాలని అన్నారు. జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెద్దమొత్తంలో నగదు జప్తు జరిగినప్పుడు ఐటి శాఖకు సమాచారమిచ్చి, నియమ నిబంధనలను పాటించాలన్నారు. విదేశీ కరెన్సీ పట్టుబడ్డప్పుడు ఇడి కి సమాచార మివ్వాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎంసిఎంసి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయ నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణి పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి లు తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

సమావేశంలో ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయన్నారు. 24 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 ఎస్ఎస్టీ టీములు ఏర్పాటుచేసి పటిష్ట నిఘా పెట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసి సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదుల పరిష్కారం, నిఘా బృందాల పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సువిధ సింగిల్ విండో ద్వారా ఎన్నికల సంబంధ అన్ని అనుమతులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి 155 దరఖాస్తులు రాగా, 109 పరిష్కరించినట్లు, 22 తిరస్కరణకు గురికాగా, 2 పరిశీలనలో, 14 పెండింగులో, 8 దరఖాస్తులు రద్దు అయినట్లు ఆయన అన్నారు. సాధారణ పౌరులకు ఇబ్బందులు కలగకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు, అనుమానాస్పద, ఎన్నికల ప్రభావానికి వినియోగిస్తారనే అనుమానితాలపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి, తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. స్థానిక పోలీసులు తనిఖీలు చేస్తున్నారని, పోలింగ్ కు ముందు డ్రై డే నాడు మిర్రర్ చెక్ పోస్టులు ఏర్పాటు



చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఏ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరాం, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ నిఘా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతినిధులు..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** ఖమ్మం నందు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు నూతనంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి సంస్థ ప్రతినిధులు కలిసినారు. వారికి మంత్రి తుమ్మల సలహాలు సూచనలు చేశారు. వర్షాకాలం రాకముందే మున్నీరు కాంక్రీట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నందు నీటి నిల్వ కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో సమన్వయ తీసుకొని చెక్ డాం నిర్వహించడం వలన భూగర్భ జలాలు పెరగడం కొరకు దోహదం పడతాయని పర్యావరణంగా అభివృద్ధి చెందని ఆయన సూచించారు. పాత బ్రిడ్జిని సుందరం కొత్తగా చేసి పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసు వారిని సంప్రదించి వారి సలహాలు సూచనలు ప్రకారం ప్రజలకు అసౌకర్యంగా కలవకుండా ట్రాఫిక్ న నియంత్రించి .మొన్నేరుకు ఇరువైపులా కొత్తగా నిర్మించున్న రిటర్నింగ్ వాళ్ళ నిర్మాణ సంస్థని సమన్వయ పరచుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.



# ప్రజలతో మమేకం కావాలి..



- కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి: నామ
- తెలంగాణా ప్రయోజనాల కోసం గొంత్తెత్తి పోరాడుతా:నామ
- నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది: పువ్వాడ
- మార్పును అందిపుచ్చుకోవాలి: తాతా మధు
- ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు





**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మక%శీ% అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపో తుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు .ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు. ఈ సమావేశంలో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్, బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాధపాలెం మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రచార రథాలను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇందిరా

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 19:**
వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు ఘనపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిర, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రచార వాహనాలను స్టేషన్ ఘనపూర్ ఇంచార్జీ సింగపురం ఇందిరా, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులుకడియం శ్రీహరి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనాపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిర మాట్లాడుతూ.. ప్రచార రథాలు గల్లీ గల్లీ, వాడ వాడ తిరిగేలా ముమ్మరంగా ప్రచారం చేసి డా.కడియం కావ్య ను అఖండ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డిల కు కానుకగా ఇవ్వాలని శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# రాజ్‌నాథ్‌సింగ్ హెలిక్యాప్టర్‌ను తనిఖీ చేసిన ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 19 (అక్షరంన్యూస్):** లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారులు నాయకుల వాహనాలను తనిఖీ చేపడుతున్నారు. వారి వెంట పలువురు అధికారులు ఉన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: